పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 77 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 18-6-2026 పేజీలు 12 వెల 5/-

## రైతుల ఖాతాల్లో మళ్లీ పీఎం కిసాన్ నగదు



**న్యూఢిల్లీ, జూన్ 17: మీడియా టుడే**

రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం ద్వారా నిధులు అందిస్తుంది. 23వ పీఎం కిసాన్ యోజన నిధుల విడుదలకు కేంద్రం ముహూర్తం ఖరారు చేసింది. జూన్ 20వ తేదీన రైతుల ఖాతాల్లో ఈ నగదు జమ కానుంది. పశ్చిమ బెంగాల్ హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దాంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. ప్రతి ఏటా మూడు దఫాలుగా ఈ నిధులను కేంద్రం విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా ఏడాదికి మొత్తం రూ. 6 వేలు రైతుల ఖాతాలో నగదు జమ అవుతాయి. అవి మూడు దఫాలుగా.. నాలుగు నెలలకు ఒకసారి రూ. 2 వేలు చొప్పున రైతుల ఖాతాల్లో ఈ నగదు కేంద్రం వేస్తోంది. 2019లో పీఎం కిసాన్ పథకాన్ని కేంద్రం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చి 13వ తేదీన 22వ విడత నగదును అసోంలోని గౌహతి వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేసిన విషయం విదితమే.

# రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే..

- విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నాం
- బడ్జెట్‌లో 8.5 శాతం కేటాయిస్తున్నాం
- ప్రభుత్వ పాఠశాలలపై నేటికీ తల్లిదండ్రుల్లో సందేహాలు
- వాటిని తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు
- నాణ్యమైన విద్యతోనే అసమానతలు దూరం
- కులాల అడ్డుగోడలు కూల్చేందుకు అన్ని వర్గాల
- విద్యార్థులకు కలిపి అంతర్జాతీయ స్థాయి స్కూళ్లు
- క్రీడలకు ప్రోత్సాహం, ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ: సీఎం
- ఆరుట్లలో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ప్రారంభం



**రంగారెడ్డి, జూన్ 17 :మీడియా టుడే**

తెలంగాణ భవిష్యత్తు, రాష్ట్ర పునర్నిర్మాణం అద్దాల మేడల్లోనో... రంగుల గోడల్లోనో లేదని, తరగతి గదుల్లోనే ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అందుకే విద్యారంగానికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో 8.5 శాతం (రూ.27 వేల కోట్లు) విద్యారంగానికే ఖర్చు చేస్తున్నామని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో రూ.15 కోట్ల వ్యయంతో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం బుధవారం ప్రారంభించారు. 'పాఠశాలలో అల్పాహారం' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. 'విద్యారంగంపై పెట్టేది ఖర్చు కాదు, భవిష్యత్తు పెట్టుబడి అని మేం సంపూర్ణంగా విశ్వసిస్తున్నాం. కానీ, ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలు వెళ్తే సరైన చదువురాదని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకవనే అనుమానాలు ఇప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఉన్నాయి. వీటిని తొలగించి తల్లిదండ్రుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కవిత వ్యక్తిగత సహాయకుడి వాంగ్మూలం నమోదు



**హైదరాబాద్,జూన్17మీడియా టుడే**

ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత వ్యక్తిగత సహాయకుడి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు బుధవారం నమోదు చేశారు. నాటి బీఆర్ఎస్ హయాం నుంచి కవిత వద్ద పనిచేస్తున్న శ్రీకాంత్ ఫోన్‌ను మావోయిస్టుల కోటాలో ట్యాపింగ్ చేశారని గుర్తించిన సిట్ అధికారులు ఆ విషయాన్ని అతనికి వివరించి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ వాంగ్మూలాన్ని కూడా సిట్ అధికారులు నమోదు చేశారు.

# అండగా ఉంటాం

- మోదీ ప్రధానిగా ఉన్నంతకాలం భారత్‌కు సాయం చేస్తాం
- ఎవరైనా దాడి చేస్తే సహాయంగా వస్తాం
- మోదీ అందంగా, దేవదూతలా ఉంటారు.. కానీ
- ఆయన గొప్ప కఠిన వాణిజ్య చర్చాకర్త: ట్రంప్



**న్యూఢిల్లీ, జూన్ 17: మీడియా టుడే**

భారత్‌పైగానీ, ప్రధాని మోదీపైగానీ దాడి జరిగితే సహాయం చేయడానికి అమెరికా వస్తుందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం భారత్‌కు శ్వేతసౌధంలో ఒక గొప్ప మిత్రుడు ఉన్నట్టేనని చెప్పారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై ప్రతిష్ఠంభన, సుంకాల విధింపు, ఇటీవల హోర్ముజ్‌లో అమెరికా దాడుల్లో ముగ్గురు భారతీయులు మరణించడం వంటి ఘటనలతో.. ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఫ్రాన్స్‌లోని ఏవియాన్ పట్టణంలో జరుగుతున్న జీ7 సదస్సు నేపథ్యంలో ప్రధాని మోదీ, ట్రంప్ సమావేశమై చర్చించారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. "భారత్, అమెరికా మధ్య గొప్ప సంబంధాలు ఉన్నాయి. ఒకవేళ భారత్‌పై దాడి జరిగితే.. మేం వారికి సహాయం చేయడానికి వస్తాం. ఒకవేళ ఎవరైనా ఆయన (మోదీ)పై దాడి చేస్తే.. మేం ఆయనకు అండగా వస్తాం.. మోదీ నాయకుడిగా ఉన్నంతకాలం భారత్‌పై ఎవరైనా దాడి చేస్తే.. మేం సహాయం చేయడానికి వస్తాం" అని చెప్పారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం భారత్‌కు శ్వేతసౌధంలో ఒక గొప్ప మిత్రుడు ఉన్నట్టేనని, అక్కడి వారందరికీ మోదీ అంటే గౌరవం ఉందని పేర్కొన్నారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం అంశాన్ని మీడియా ప్రస్తావించగా.. ట్రంప్ స్పందిస్తూ మోదీ కఠినమైన చర్చాకర్త (నెగోషియేటర్) అని చెప్పారు.

# సాయికృష్ణ అదృశ్యంపై సీఎం సీరియస్

### సింగపూర్ నుంచి రాగానే ఉప ముఖ్యమంత్రి, సీఎస్, డీజీపీ, నిఘా చీఫ్, కమిషనర్‌తో భేటీ

- తక్షణం సస్పెండ్ చేయాలని నిర్ణయం
- సీనియర్ ఐపీఎసతో విచారణకు ఆదేశం
- దర్యాప్తు అధికారిగా రాజమండ్రి ఎస్పీ
- సాయికృష్ణ, సీఐ ఒకే కులంవారు
- అయినా ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రతి విషయానికీ కులం రంగు
- ఇలాంటి శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం
- సాయికృష్ణపై 22 కేసులు, రౌడీషీట్..
- గత డిసెంబరులో స్నేహితుడిని చంపి
- జగ్గయ్యపేట ఆస్పత్రిలో పడేసిన వైనం
- అరెస్టుచేసి జైలుకు పంపిన పోలీసులు
- బెయిల్‌పై వచ్చాక మార్కాపురం పయనం
- అక్కడి నుంచి కృష్ణలంక పోలీసులే తీసుకొచ్చి చంపేశారంటున్న తల్లి
- హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్
- ఆచూకీ కోసం పది ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశామన్న పోలీసు కమిషనర్
- కోర్టు విచారణ ఈ నెల 29కి వాయిదా



**అమరావతి/విజయవాడ, జూన్ 17 మీడియా టుడే**

విజయవాడలోని కృష్ణలంక పోలీసు స్టేషన్ పరిధిలో గాదె సాయికృష్ణ అదృశ్యం ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా పరిగణించారు. లాకప్ డెత్ అని.. సాయికృష్ణను పోలీసులు కొట్టి చంపారంటూ వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలికి తీయాలని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాను ఆదేశించారు. సింగపూర్ పర్యటన ముగించుకుని బుధవారం మధ్యాహ్నం వెలగపూడిలోని సచివాలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సీఎస్ సాయిప్రసాద్, డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్‌చంద్ర లడ్డా, విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబుతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి, సాయికృష్ణ అదృశ్యం, లాకప్ డెత్ ఆరోపణలు, వాటి వెనకున్న శక్తులు, కుల చిచ్చుకు జరుగుతున్న కుట్రలు, ఇతర పరిణామాలపై చర్చించారు. కేసులో పురోగతి, పోలీసుల పాత్ర, వాస్తవాలపై అ?ధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. డీజీపీ బదులిస్తూ.. కృష్ణలంక సీఐ నాగరాజును వీఆర్‌కు పంపామని చెప్పారు.

# పూడికతో జలాశయాల్లో తగ్గుతున్న నీటి నిల్వ

- శాస్త్రీయ విధానంలో తొలగింపు చేపట్టాలి - ఆక్వా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- అధిక బరువు తగ్గదా? - ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలి
- తెలంగాణకు అన్వయం చేసుకోవాలి - నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, జూన్ 17 మీడియా టుడే**

: జలాశయాల్లో పూడిక తీత కోసం స్థిరమైన, శాస్త్రీయ ప్రణాళికను రూపొందించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో ఆయన అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పూడికతీత కోసం ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలపై అధ్యయనం చేసి, తెలంగాణలో అమలు చేయడానికి వీలుగా విధి విధానాలు రూపొందించాలని నిర్దేశించారు. కేంద్రప్రభుత్వం రూపొందించిన జాతీయ పూడిక తీత పాలసీని అన్వయం చేసుకొని, దీనిపై పూర్తిగా అధ్యయనం చేపట్టాలన్నారు. ఏయేటికాయేడు వరదతో పాటు వచ్చే పూడిక జలాశయాల నీటి నిల్వ సామర్థ్యాన్ని తగ్గిస్తోందన్నారు. కేరళ రాష్ట్రంలోని పాలక్కాడ్ జిల్లాలోని మంగళం ఆనకట్టలో 2017లో చేపట్టిన పూడిక తీత కార్యక్రమం సఫలీకృతమయిందన్నారు. శాస్త్రీయ విధానంలో చేపట్టిన పనుల వల్ల అక్కడ పూడికతీత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. కడెం ప్రాజెక్టులో పూడిక తొలగింపు పనులు చేపడుతున్న సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సమీక్షించారు. లోయర్ మానేరు డ్యామ్(ఎల్ఎండీ), మిడ్ మానేరు రిజర్వాయర్(ఎంఎంఆర్)లలో జరుగుతున్న పూడిక తొలగింపు పనుల పురోగతిని మంత్రి ఆరా తీశారు. పనుల్లో వేగాన్ని పెంచడానికి వీలుగా, అడ్డంకులను తొలగించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు(ఎస్ఆర్ఎస్పీ), నిజాంసాగర్ ప్రాజెక్టుల్లో పూడిక ఏ మేరకు చేరిందనే అంశంపై అధ్యయనం చేసి, నివేదిక అందించాలన్నారు. జలాశయాల నిర్వహణలో శాస్త్రీయ, దీర్ఘకాలిక దృక్పథాన్ని అవలంబించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వరద నియంత్రణ, నీటి సంరక్షణ, సాగునీటి స్థిరత్వం సాధనలో పూడిక తొలగింపును కీలక అంశంగా పరిగణిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. రాష్ట్రంలోని జలాశయాల్లో పూడిక తొలగింపు బాధ్యతలను ఈఎన్‌సీ(ఓ అండ్ ఎం)లకు అప్పగించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ. శ్రీధర్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, ఈఎన్‌సీ రమ్మ?షబాబు, ఈఎన్‌సీ(ఓఅండ్ ఎం) మధుసూదన్‌రావు, జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కో-ఆర్డినేటర్‌గా సుదర్శన్‌రెడ్డి?

**హైదరాబాద్, జూన్ 17 మీడియా టుడే**




యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ పనుల్లో వేగం పెంచేందుకు, ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సమన్వయం చేసేందుకు వీలుగా ప్రత్యేక కో- ఆర్డినేటర్‌ను నియమించనుంది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఉన్న సుదర్శన్ రెడ్డిని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కో-ఆర్డినేటర్‌గా నియమించాలని నిర్ణయించినట్టు తెలిసింది. కాగా, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణ పనుల పురోగతిపై సీఎం రేవంత్ బుధవారం సమీక్షించారు. భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్ ఉన్నాయన్న విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం వెంటనే ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాకి ఫోన్ చేసి మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ బిల్లులు పెండింగ్‌లో లేకుండా చూడాలని సూచించారు. ఈ సమీక్ష సందర్భంగానే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మెడికల్ కాలేజీల నిర్మాణాలు చేపట్టిన తెలంగాణ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ తరపున ప్రభుత్వంతో సంప్రదింపులు చేయడం, బిల్లుల చెల్లింపులను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కో- ఆర్డినేటర్ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. సుదర్శన్ రెడ్డిని నియమించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ ఎకో పార్కులో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ఏడాది వనమహోత్సవ కార్యక్రమం గురువారం ప్రారంభం కానుంది. నాగలింగ మొక్కను నాటి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ నేరేడు మొక్కను నాటనున్నారు. వనమహోత్సవం-2026కు అటవీ శాఖ విస్తృత స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలా ఉండగా, గుర్రంగూడ ఎకో పార్కులో రూ.11.57 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను రేవంత్ ప్రారంభించనున్నారు.

## రెండోవిడత ఇందిరమ్మ ఇళ్లలో గుడిసెవాసులకే ప్రాధాన్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**హైదరాబాద్, జూన్ 17 మీడియా టుడే**

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హౌసింగ్ శాఖ అధికారులతో మంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 75 వేల మంది గుడిసెల్లో నివసిస్తున్నామని ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నారని, వాటన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించి అర్హులను గుర్తించాలని సూచించారు. గుడిసెల్లో నివసిస్తూ గతంలో ప్రజాపాలన లేదా ఇతర కార్యక్రమాల్లో దరఖాస్తు చేసుకోనివారు ఇప్పుడు మళ్లీ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. రెండో విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 50 వేల ఇళ్లకు ప్రభుత్వం



రూఫ్ రీప్ల?సమెంట్ వెసులుబాటు కల్పించిందన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పైకప్పుల కింద నివసిస్తూ ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను గుర్తించి వారికి ఆర్‌సీసీ స్లాబ్ నిర్మాణం కోసం రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. అలాగే గతంలో వివిధ గృహ నిర్మాణ పథకాల కింద ఇళ్లు మంజూరై ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న ఇళ్లను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించాలని ఆదేశించారు.

# జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు

**ఎరువుల గోదాంలు మరియు విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ**



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 17**

జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం లోని పీఏసీఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా అప్ ద్వారా విక్రయాల ను పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులకు కావలిసిన యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని సూచించారు. సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గోదాముల నిర్మాణానికి సంబంధించి పనులు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను ఆదేశించారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు గ్రామంలో గోదాముల నిర్మాణానికి సంబంధించి ప్రదిపాదిత స్థలాన్ని పరిశీలించారు.జిల్లాలో పెరుగుతున్న పంటల దిగుబడికి అనుగుణంగా గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాబార్డ్ సహకారంతో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత గోదాముల నిర్మాణం తో జాబితాపూరు ప్రాంతం జిల్లాలో ధాన్యం నిల్వ కేంద్రం గా మారుతుందని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాముల నిర్మాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా అంతర్గాం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు.ఈ పరిశీలనలో జిల్లా సహకార అధికారి చెరుకు మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, ఏ డి ఏ నాయక్, రూరల్ తాశీల్దార్ హకీం మరియు తదితరులు ఉన్నారు

# శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో ఘనంగా గాయత్రి యజ్ఞం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 17 :**

ఆర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో బుధవారం గాయత్రి యజ్ఞాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, మంచి సంస్కారాలు, ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం వేద మంత్రోచ్చారణల మధ్య ప్రారంభమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని గాయత్రి మంత్ర జపంతో యజ్ఞంలో పాల్గొన్నారు. యజ్ఞం ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, సత్ప్రవర్తన అలవడతాయని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గాయత్రి మంత్రం ప్రాముఖ్యత, యజ్ఞాల ఆధ్యాత్మిక మరియు శాస్త్రీయ ప్రయోజనాల గురించి వివరించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం అందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి రవినాథ్,పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు వంశీ కృష్ణ, సెక్రటరీ ప్రసన్న గౌడ్, ఉపాధ్యక్షులు కిరణ్, నితిన్, శ్రీనివాస్, మేనేజ్మెంట్ భాను తేజ్, అభిమన్యు, ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. యజ్ఞం విజయవంతంగా నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.



# మెదక్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి రజతోత్సవ వేడుకలు

**అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు కలగాలి**

**అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన కంతారెడ్డి తిరుపతిరెడ్డి..**

**ఆలయ అభివృద్ధికి చేయూతగా రూ.2.11 లక్షల విరాళం..**



**మెదక్ జిల్లా మీడియా టుడే జోన్ 17**

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు.మెదక్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకల్లో బుధవారం పాల్గొన్న ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కంతారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుతాయని అన్నారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.అనంతరం ఆలయ అర్చకులు వైద్యరాజు పంతులు కంతారెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధి కోసం రూ.2 లక్షల 11 వేల నగదు విరాళాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అక్కిరెడ్డి. కృష్ణారెడ్డి, మాణిక్‌రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లుబట్టి .ఉదయ్‌కుమార్, దీపక్ కుమార్, ఖాజా సోయల్ మొహెుద్దీన్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్,పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సాంగు.స్వామి, చంద్రమోహన్ గౌడ్,మాయ మల్లేశం, జగదీష్ ,ఇందాద్, సాయి,ఇస్మాయిల్,గంజి నవీన్, ప్రసాద్,కిరణ్ గౌడ్, వినయ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల, కళాశాలల బస్సుల ఫిట్‌నెస్‌పై ప్రత్యేక తనిఖీలు

**పాఠశాల బస్సులు నిబంధనలకు అనుగుణంగా ఉండాలి**

**భద్రత ప్రమాణాలు పాటించని బస్సులపై చట్టపరమైన చర్యలు**

**విద్యార్థుల భద్రతలో రాజీ లేదు - మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 17**


మెదక్ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ సంయుక్తంగా పాఠశాల, కళాశాల బస్సుల ఫిట్‌నెస్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాయి.జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని విద్యాసంస్థల బస్సులను రవాణా శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేస్తున్నారు. ఈ తనిఖీల్లో బస్సుల ఫిట్‌నెస్, బ్రేకులు, టైర్ల పరిస్థితి, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఎమర్జెన్సీ డోర్, జీపీఎస్, సీసీ కెమెరాలు తదితర భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.నిర్దేశిత నిబంధనలను పాటించని వాహనాలపై మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యమని పేర్కొన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, పాఠశాల యాజమాన్యాలు, కళాశాలల నిర్వాహకులు మరియు వాహన యజమానులు అన్ని భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఫిట్‌నెస్ లేని వాహనాలను విద్యార్థుల రవాణాకు వినియోగించరాదని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించేందుకు అన్ని విద్యాసంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# మురుగునీటి కాలువలు నిర్మించాలి

**సిపిఎం డిమాండ్**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 17**

రాంపూర్ కాలనీలో మురుగునీటి కాలువలు నిర్మించాలనీ సీపీఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ అన్నారు.పార్టీ తీసుకున్న స్థానిక సమస్యలపై క్యాంపియన్ లో భాగంగా కూల్చారం మండలం లోని రాంపూర్ కాలనీలో బుధవారం సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో సుమారు 100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇళ్లలో వాడిన మురుగు నీరు ఇళ్లల్లోనుండి బయటకు వెళ్లడానికి మురుగు నీటి కాలువలు లేకపోవడం తో అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.వర్షాకాలం లో పడిన వర్షం నీరు మొత్తం ఇళ్ల మధ్యలో నిలుస్తుందన్నారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుంచి మెదక్ నుండి హైదరాబాద్ వెళ్ళే మెయిన్ రోడ్డు వరకు ఒక పెద్ద మురుగు కాలువ లో నీరు ఎటు వెళ్లకుండా ఎక్కడి కక్కడ నిలిచి దోమలు, పురుగులు,వర్షాకాలంలో అయితే ఇళ్లలోకి మురుగునీరుతో పాటు క్రిమి కీటకాలు వస్తాయన్నారు.దీంతో ప్రజలు వర్షాకాలంలో తీవ్ర భయభ్రాంతులకు లోనవుతున్నారన్నారు. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరం లో ఉన్న గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించక పోవడం అన్యాయమన్నారు.ప్రభుత్వ ఇప్పటి కైన వెంటనే స్పందించి రాంపూర్ కాలనీలో మురుగునీటి కాలువలు లేక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ,మురుగు నీటి కాలువలు నిర్మించాలనీ సిపిఎం పార్టీ గా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**- ప్రతి రైతుకు ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కోరం కనకయ్య.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 17(మీడియా టుడే):**

రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను సులభంగా బుక్ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ,జిల్లాలో వ్యవసాయ అవసరాలకు సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని, ప్రస్తుతం 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు ఎరువులు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సమతుల్య ఎరువుల వినియోగంతో పాటు వ్యవసాయ శాఖ సూచించే శాస్త్రీయ విధానాలను పాటించాలని రైతులకు సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల వైవిధ్యీకరణ, పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. టేకులపల్లి మండలంలో ఐదు రైతు వేదికల ద్వారా యూరియాను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతులు 1800-123-7157 టోల్ ఫ్రీ నంబర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, ప్రతి రైతుకు తగినంత ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించడం కూడా అందులో భాగమేనన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.అనంతరం యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులకు జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కోరం కనకయ్య యూరియా బస్తాలను అందజేశారు.టేకులపల్లి పర్యటనలో భాగంగా ఏ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. లబ్ధిదారురాలు ధారావత్ చుక్కి నిర్మిస్తున్న ఇంటి పనుల పురోగతి, నిధుల విడుదలపై వివరాలు తెలుసుకుని నిర్మాణాలను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్కినేని సురేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సర్పంచ్ బోడ బాలు, కొత్తగూడెం ఆర్డీవో మధు, సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి

**-సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 17:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా వెంటనే మార్చాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల జనాభా కలిగిన వలిగొండ పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేవలం ఎనిమిది పడకల ఆసుపత్రిగా ఉండటం వల్ల సరైన వైద్య సేవలు అందక పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వెంటనే వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండాల్సి ఉండగా కేవలం ఒకరు మాత్రమే ఉన్నారని వెంటనే రెండవ మెడికల్ ఆఫీసర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలోకి వచ్చే రోగులకు మందులు ఇవ్వడానికి ఫార్మసిస్ట్ లేరని వెంటనే ఖాళీగా ఉన్న ఫార్మాసిస్ట్ పోస్టును భర్తీ చేయాలని డిమాండ్ చేశారు రాత్రి వాచ్మెన్ కు ప్రభుత్వం నుండి సక్రమంగా జీతాలు రాకపోవడంతో వారు బయటికి వెళ్లిపోయారని వెంటనే రెగ్యులర్ వాచ్మెన్ నియమించి వారికి సక్రమంగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూత్రశాలల్లో సరైన నీటి వసతి లేక స్కావెంజర్ లేకపోవడంతో తీవ్రమైన దుర్గంధంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వలిగొండ సబ్ సెంటర్ కు నూతన భవనాన్ని నిర్మించాలని ఖాళీగా ఉన్న ఏఎన్ఎం మరియు మూడు ఆశా కార్యకర్తల పోస్టుల్ని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు కొండూరు సత్తయ్య,ధ్యానబోయిన యాదగిరి,ప్రజలు యాదమ్మ, అమృతమ్మ, నరసింహ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బోదులబండగ్రామపంచాయతీ సర్పంచ్ కట్టెకోలనాగార్జునను ఘనంగా సన్మానించినకందుల దత్తు





**నేలకొండపల్లి జూన్ 17 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి మండల పరిధిలోని బోదుల బండ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్టెకోల నాగార్జున.తెలంగాణ రాష్ట్రరెవిన్యూగృహనిర్మాణ.సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసేందుకు హైదరాబాద్ వెళ్లారు. బోదులబండ గ్రామానికి చెందిన కందుల దత్తు. బెల్లం విష్ణులు. గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచిన కట్టెకోల నాగార్జునను పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోదులబండ సొసైటీ చైర్మన్ చైర్మన్ అనంతు కాశయ్య. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మీసా నాగేశ్వరరావు. యర్ర చలపతిరావు.ఆనంతు రామకృష్ణ. నెల్లూరినాగేశ్వరావు.తదితరులు పాల్గొన్నారు.

## పట్వారి తులసిని సన్మానించిన గౌడ సంఘం నాయకులు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 17 :**



ఆర్మూర్ పట్టణ సామాజిక సేవకులు జాతీయ అవార్డు గ్రహీత పట్వారి తులసి కుమార్ ఇటీవల మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఉత్తమ పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు అందుకున్న తులసి ని, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు. లింబా గౌడ్, హౌసింగ్ బోర్డు గౌడ సంఘం అధ్యక్షులు సురేందర్ గౌడ్, రమేష్ గౌడ్, రమేష్, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో వారి మాతృ మూర్తి పట్వారీ బాల సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ షాపింగ్ మాల్‌లో అవగాహన సదస్సు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 17 :**

ఆర్మూర్ పట్టణంలోని మన కాలనీ మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎస్సై రజినీకాంత్, ఆనంద్ షాపింగ్ మాల్ లో ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆనంద్ షాపింగ్ మాల్ లో పనిచేసే ఉద్యోగులకు ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల కార్యక్రమాలపై సి సి కెమెరాల అవగాహన సదస్సు నిర్వహించినారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని షాపింగ్ మహల్ లో గాని ఇంకా ఎక్కడైనా కొనుగోలు చేసే క్రమంలో చుట్టుపక్కల ఎవరైనా అనుమానస్పదంగా అనిపిస్తే పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, ఎస్సై రజినీకాంత్ తెలిపారు.

## మగ్గిడి ప్రీ ప్రైమరీ స్కూల్ కు విశేష స్పందన

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 17 :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగ ప్రారంభిస్తున్న ప్రీ ప్రైమరీ స్కూల్ మగ్గిడి గ్రామంలో బుధవారం సర్పంచ్ చంద్రకాంత్ గౌడ్, ప్రిన్సిపల్ జామలుద్దీన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడాడుతూ ప్రీ ప్రైమరీ స్కూల్ ను మగ్గిడి గ్రామానికి కేటగించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తు, ప్రస్తుతం ఆర్మూర్ మండలంలో ఉన్న స్కూల్లలో మొట్ట మొదటి స్థానంలో మగ్గిడి గ్రామంలో ఉండే స్కూల్స్ ఉంటాయని, దీనికి ఉదాహరణగా ప్రారంభించిన మొదటి సంవత్సరం లోనే ప్రీ ప్రైమరీ స్కూల్ లో దాదాపుగా 30 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందటం జరిగిందన్నారు. దీని కోసం కృషి చేస్తున్న స్కూల్ అధ్యాపక బృందానికి, గ్రామ ప్రజలకి ధన్యవాదములు తెలియజేశారు. ప్రభుత్వం కూడా సహకరించి మగ్గిడి గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్కూల్స్ చిన్న చిన్న సమస్యలని పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జామలుద్దీన్, టీచర్స్ గంగాధర్, వార్డ్ మెంబర్స్ థౌడశెట్టి శ్రీను, పినిల్, మోతె సంతోష్, సాయి కుమార్, మనోజ్ గౌడ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ జూన్ : 17**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని బుధవారంరోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలందర్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్టల్‌లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను పరిశీలించి వాటి నిర్వహణపై ఆరా తీశారు. అలాగే హాస్టల్ ప్రాంగణంలోని పరిశుభ్రత, స్టోర్ రూములు, తరగతి గదులు మరియు ఇతర మౌలిక వసతులను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. హాస్టల్‌లో ఇటీవల చేరిన కొత్త విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి విద్యాభ్యాసం గురించి తెలుసుకున్నారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ప్రోత్సహించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వపాఠశాలల్లోనేనాణ్యనవి ద్య.అందుతుంది

## అనాసాగరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మదర్ సాబ్

**నేలకొండపల్లి జూన్17 (మీడియా టుడే ప్రతినిధి)**



నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాసం జరిగింది. ఈ సందర్భంగా అనా సాగరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మదర్ సాబ్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలలో నే నాణ్యమైన విద్యలభిస్తుందనిచెప్పారు.అనంతరం ఉచిత బుక్స్ ను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలోనే అర్హత కలిగినఉపాధ్యాయులు ఉంటారని. అందుకేనాణ్యమైన విద్యలభిస్తుందని మదర్ సాబ్ పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలుచేసేవారంతా గతంలో పభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారేననిఆయనగుర్తుచేశారు. విద్యార్థులతల్లిదండ్రులుతమ పిల్లలను ప్రవేట్ పాఠశాలలుకాకుండా ప్రభుత్వపాఠశాలలోచదివిం చడంఎంతో ఉత్తమమని ఆయన చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అన్ని రంగాలలో ముందుంటారని. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ మోజులో పడిఅధిక ఫీజులుకట్టి ప్రైవేటుపాఠశాలల్లోచదివించవద్దనిఆయనచెప్పారు.ఈ కార్యక్రమంలో అనాసాగరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు.గోవిందరావు. అనాసాగరం గ్రామపంచాయతీ కార్యదర్శి చట్టు వీరభద్రం. అనాసాగరం అంగన్వాడి టీచర్ స్రవంతి.ఆశా వర్కర్లు. దుంపల నాగమణి. ఊటుకూరి విజయలక్ష్మి. గ్రామపంచాయతీ సిబ్బంది షేక్ రహీంతుల్లా. ఊటుకూరు సువార్త.తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం: ఎస్పీ రోహిత్ రాజు.

## మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సాయం.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 17(మీడియా టుడే):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజ్ మహమూద్ కుటుంబానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం తన కార్యాలయంలో రూ.1 లక్ష ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విధి నిర్వహణతో పాటు ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అలాగే ప్రభుత్వం తరఫున మరణించిన పోలీసు అధికారులు, సిబ్బంది కుటుంబాలకు అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు, ఆర్థిక సహాయాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ ఏవో మంజ్యా నాయక్, పోలీస్ అధికారుల సంఘం సభ్యుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి నిర్మూలనకు సమన్వయంతో పనిచేయాలి

## డీఎంహెచ్‌వో డా. తుకారాం రాథోడ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 17(మీడియా టుడే):**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ అధ్యక్షతన కుష్ఠు నిర్మూలన కార్యక్రమాలపై డిపిఎంఓలు (లెప్రసీ), హెల్త్ ఎడ్యుకేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి అనుమానితులను త్వరగా గుర్తించి పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయిన వారికి వెంటనే మల్టీ డ్రగ్ థెరపీ (ఎండీటీ) చికిత్స ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్ర పరిధిలో యాక్టివ్ కేస్ సెర్చ్, కాంటాక్ట్ సర్వేలు, ఫాలోఅప్ పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు.వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ, లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించేలా చైతన్యం కల్పించాలని హెల్త్ ఎడ్యుకేటర్లకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చికిత్స, వైకల్య నివారణ చర్యలు, స్వీయ సంరక్షణ పద్ధతులపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.పాఠశాలలు, గ్రామసభలు, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఐఈసీ, బీసీసీ కార్యక్రమాలను బలోపేతం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో చేతబడి, బాణామతి, మూఢనమ్మకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో డా. ప్రతాప్, ఫిజియోథెరపిస్ట్ భద్రు, మోహన్, శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్లు జయలక్ష్మి, రమాదేవి, బేబీ, వినయ్ కుమార్, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

**అనంతగిరి జూన్ 17 మీడియా టుడే-:**



అనంతగిరి: కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్నారై ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెల్లంకొండ రవి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉయ్యాల వీరయ్య గౌడ్ నేతృత్వంలో ఖానాపురం ప్రభుత్వ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ చేసి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు శీలం నాగేంద్రబాబు, మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, నాయకులు అజ్మీర్ సాగర్, కంటూ గోపి, ఎలుగూరి నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోనే కాంగ్రెస్‌లోకి చేరికలు

## బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెప్ శ్రీనివాస్

**జేడీ మల్లంపల్లి,జూన్ 17(మీడియా టుడే )**



అధికార బలంతో, అక్రమ నోటీసులతో ప్రజాప్రతినిధులను భయపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం ఆ పార్టీ దిగజారుడుత నానికి నిదర్శనమని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల అధ్యక్షులు పాలెప్ శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. మహ మ్మద్ గౌస్ పల్లి గ్రామ శ్రేయస్సు కోసం స్మశాన వాటికలోని పిచ్చి తుమ్మ చెట్లను సర్పంచ్ పసుల కార్తీక్ తొలగిస్తే, వాటిని హరితహారం చెట్లుగా తప్పుడు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ నాయకులు కలెక్టర్, డీపీఓలకు ఫిర్యాదులు చేసి, అధికారులపై ఒత్తిడి తెచ్చి షోకాజ్ నోటీసులు ఇప్పించారని మండిపడ్డారు. తీరా ఇప్పుడు ఆ నోటీసులను అడ్డం పెట్టుకొని, 'తమ పార్టీలో చేరితే నోటీసులు లేకుండా చేస్తాం.. లేదంటే పదవి తీసేస్తాం' అని బ్లాక్‌మెయిల్ చేసి సర్పంచ్, ఉప సర్పంచ్‌లను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం కుట్రపూరిత రాజకీయాలకు నిదర్శనమని, ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు లాంటి ఈ కక్షసాధింపు చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, అధికారులపై ఒత్తిడి తెచ్చి పెట్టిన ఈ అక్రమ ఫిర్యాదులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు; ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, నారోజు హరినాథ్, చోటు మహమ్మద్, సురేష్, మొగ్రి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్

## - ప్రతి రైతుకు ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 17(మీడియా టుడే):**

రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను సులభంగా బుక్ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ,జిల్లాలో వ్యవసాయ అవసరాలకు సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని, ప్రస్తుతం 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు ఎరువులు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సమతుల్య ఎరువుల వినియోగంతో పాటు వ్యవసాయ శాఖ సూచించే శాస్త్రీయ విధానాలను పాటించాలని రైతులకు సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల వైవిధ్యీకరణ, పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. టేకులపల్లి మండలంలో ఐదు రైతు వేదికల ద్వారా యూరియాను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతులు 1800-123-7157 టోల్ ఫ్రీ నంబర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, ప్రతి రైతుకు తగినంత ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించడం కూడా అందులో భాగమేనన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.అనంతరం యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులకు జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కోరం కనకయ్య యూరియా బస్తాలను అందజేశారు.టేకులపల్లి పర్యటనలో భాగంగా ఏ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. లబ్ధిదారురాలు ధారావత్ చుక్కి నిర్మిస్తున్న ఇంటి పనుల పురోగతి, నిధుల విడుదలపై వివరాలు తెలుసుకుని నిర్మాణాలను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్కినేని సురేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సర్పంచ్ బోడ బాలు, కొత్తగూడెం ఆర్డీవో మధు, సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గీతంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు

## గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రారంభం - వెల్లడించిన ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 17 :**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాలు కొనసాగుతున్నట్టు బుధవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఒక కీలక విద్యా మైలురాయిగా, విశ్వవిద్యాలయం తన బహుళ విషయక అభ్యాస పర్యావరణ వ్యవస్థను మరింత విస్తరిస్తూ, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించినట్టు తెలియజేశారు. హైదరాబాదు ప్రాంగణం ఈ ఏడాది అనేక కొత్త కోర్సులను ప్రవేశపెట్టిందని తెలిపారు. వాటిలో ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కింద నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఏ బీఈడీ, బీఎస్సీ బీఈడీ; బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సహకారంతో బీబీఏ (ఎంటర్ ప్రెన్యూర్ షిప్); అలాగే బీఎస్సీ మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎంటెక్ రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎం.ఫార్మా (ఇండస్ట్రియల్ ఫార్మసీ -- పీసీఐ ఆమోదం పొందాల్సి ఉంది) వంటివి ఉన్నట్టు వివరించారు. ఈ మార్పుచేర్పులు, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ పోకడలు, సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యను తీర్చిదిద్దాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయన్నారు. గీతం హైదరాబాదు ప్రత్యేకత, దాని లిబరల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్ అని, ఇది విద్యార్థులకు వివిధ విభాగాలలో మేజర్, మైనర్లను కలపడానికి వీలుకల్పిస్తూ, ఆయా విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా విద్యనభ్యసించ వచ్చని తెలిపారు. ఈ విధానం అభ్యాసకులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, జ్ఞానంలో లోతు, విస్తృతి.. రెండింటినీ పొందేందుకు అనుమతిస్తుందన్నారు. గీతం ప్రవేశ పరీక్ష (గాట్-2026) ద్వారా గానీ, లేదా టీజీ/ఏపీ ఈఏపీసెట్, ఎన్ సెట్, నాటా, జేఈఈ, సీయూసెట్, క్యాట్ ( టీజీ అండ్ ఏపి ఈఏపిసీఈటీ, ఎన్ సీఈటీ, ఎన్ఏటీఏ, జెఈఈ, సీయూఈటీ, సీఏటీ ) ఇతర గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల ద్వారా కూడా ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. అర్హత పరీక్షలో చూపిన ప్రతిభ, పనితీరు ఆధారంగా, విద్యార్థులు ట్యూషన్ ఫీజు, ఆహారం, వసతిలో వంద శాతం వరకు ఉపకార వేతనాలను (స్కాలర్ షిప్) పొందవచ్చని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం నిర్వహించే జాతీయ-స్థాయి ప్రవేశ పరీక్ష (గాట్-2026) జూన్ 28న దేశ వ్యాప్తంగా ఆన్ లైన్ విధానంలో జరగనుందని, దానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 26న అని వెల్లడించారు. గీతం, హైదరాబాద్ ప్రాంగణం తన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, బిజినెస్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ, పబ్లిక్ పాలసీ, కొత్తగా స్థాపించిన స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా వివిధ కోర్సులను అందిస్తోందన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ, ఎంటర్ ప్రెన్యూర్ షిప్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, సైకాలజీ, ఎకనామిక్స్, మీడియా స్టడీస్, టీచర్ ఎడ్యుకేషన్ వంటి పలు అభివృద్ధి చెందుతున్న రంగాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించినట్టు తెలియజేశారు. గీతం హైదరాబాద్, 350కి పైగా ప్రముఖ నియామక సంస్థలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూ, విభిన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలను అందిస్తోందన్నారు. గీతం హైదరాబాదు పరివర్తనాత్మక విద్య వ్యక్తులను అర్థవంతమైన వృత్తిని నిర్మించుకోవడానికి, సమాజానికి దోహదపడటానికి శక్తినిస్తుందని తాము విశ్వసిస్తున్నట్టు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించడం, రోబోటిక్స్, ఏఐ, వ్యవస్థాపకత, జీవశాస్త్రాలు, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం వంటివి, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. లిబరల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్, బహుళ-విషయాల అభ్యాస వాతావరణం ద్వారా, విద్యార్థులు వారి ఆసక్తులను అన్వేషించడానికి, విమర్శనాత్మక నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా, ఆవిష్కర్తలుగా, నాయకులుగా ఎదగడానికి తాము అవకాశాలను కల్పిస్తున్నట్టు ఒకింత గర్వంగా వెల్లడించారు. ఇతర వివరాల కోసం డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ గీతం. ఎడ్యు ను సందర్శించాలని సూచించారు.

# వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా వెంటనే మార్చాలి

## సిపిఎం మండల కార్యదర్శి : సిర్పంగి స్వామి



**మీడియా టుడే వలిగొండ జూన్ : 17**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా వెంటనే మార్చాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. బుధవారం రోజు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల జనాభా కలిగిన వలిగొండ పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేవలం ఎనిమిది పడకల ఆసుపత్రిగా ఉండటం వల్ల సరైన వైద్య సేవలు అందక పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వెంటనే వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండాల్సి ఉండగా కేవలం ఒకరు మాత్రమే ఉన్నారని వెంటనే రెండవ మెడికల్ ఆఫీసర్ ను నియమించాలని డిమాండ్ చేశారు ఆస్పత్రిలోకి వచ్చే రోగులకు మందులు ఇవ్వడానికి ఫార్మసిస్ట్ లేరని వెంటనే ఖాళీగా ఉన్న ఫార్మాసిస్ట్ పోస్టును భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాత్రి వాచ్ మెన్ కు ప్రభుత్వం నుండి సక్రమంగా జీతాలు రాకపోవడంతో వారు బయటికి వెళ్లిపోయారని వెంటనే రెగ్యులర్ వాచ్మెన్ నియమించి వారికి సక్రమంగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూత్రశాలల్లో సరైన నీటి వసతి లేక స్కావెంజర్ లేకపోవడంతో తీవ్రమైన దుర్గంధంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వలిగొండ సబ్ సెంటర్ కు నూతన భవనాన్ని నిర్మించాలని ఖాళీగా ఉన్న ఏఎన్ఎం మరియు మూడు ఆశా కార్యకర్తల పోస్టుల్ని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు కొండూరు సత్తయ్య, ధ్యానబోయిన యాదగిరి, ప్రజలు యాదమ్మ, అమృతమ్మ, నరసింహ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రక్షణే లక్ష్యంగా కొత్తగూడెం-ఇల్లందు ఏరియాల త్రైపాక్షిక సమీక్ష సమావేశం

## జీరో హార్మ్ లక్ష్యంతో సురక్షిత బొగ్గు ఉత్పత్తికి పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 17(మీడియా టుడే):**



కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్‌లో మంగళవారం కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా 20వ, 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం గని ప్రమాదాల్లో మరణించిన వారికి మౌనం పాటించి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఇల్లందు ఏరియా అధికారులు గత సమావేశాల మినిట్స్, ప్రమాదాల నియంత్రణకు చేపడుతున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా గనుల్లో రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, జీరో హార్మ్ లక్ష్యంతో సురక్షిత ఉత్పత్తి సాధించాలని సూచించారు. డీజీఎంఎస్ అధికారులు గనుల్లో అమలవుతున్న రక్షణ చర్యలను సమీక్షించి, ప్రమాదాల నివారణకు మరింత పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రమాద రహితంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా నిర్వహించిన కొత్తగూడెం, ఇల్లందు ఏరియా అధికారులను అభినందించారు. సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డీఎంఎస్ అధికారులు, జీఎంలు, యూనియన్ ప్రతినిధులు, ప్రాజెక్టు అధికారులు, రక్షణ అధికారులు, ఇంజనీర్లు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, కాంట్రాక్టు ప్రతినిధులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌లో జూన్ 19న పీఐబీ 'వార్తాలాప్' మీడియా వర్క్‌షాప్

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాల పాలనా కాలంలో అమలు చేసిన ముఖ్యమైన పథకాల గురించీ, అలాగే పాత్రికేయ వృత్తిలో కృత్రిమ మేధ వినియోగం వంటి అంశాలపై నిపుణుల ఆధ్వర్యంలో పాత్రికేయులకు అవగాహన కల్పించాలన్న ముఖ్యోద్దేశంతో- భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన పత్రికా సమాచార కేంద్రం (పీఐబీ)- హైదరాబాద్- ఆధ్వర్యంలో "వార్తాలాప్ - మీడియా వర్క్‌షాప్" కార్యక్రమాన్నీ, కృత్రిమ మేధపై ఒక ప్రత్యేక సదస్సునీ నిర్వహిస్తున్నారు. వార్తాలాప్ - మీడియా వర్క్‌షాప్ జూన్ 19, 2026 శుక్రవారం ఉదయం 10 గంటలకు మహబూబ్‌నగర్‌లోని హిమాలయ బ్యాంక్వెట్ హాల్‌లో జరగనుంది.ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.మహబూబ్‌నగర్ జిల్లాకి చెందిన పాత్రికేయులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పీఐబీ-హైదరాబాద్ ఏడీజీ శ్రీమతి శృతీ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమం -- అభివృద్ధికి సమాన ప్రాధాన్యత

**- బూర్గంపాడులో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఘన స్వాగతం**

**- రూ.65 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం..**

**- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**బూర్గంపహాడ్ ,జూన్ 17( మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బిజీబిజీగా గడిపారు. రూ.65 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలలతో సన్మానించి, పూల వర్షం కురిపిస్తూ ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.అనంతరం సారపాకలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బూర్గంపాడు మండలానికి చెందిన 34 మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.34,03,944 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. అలాగే మరో 25 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.అనంతరం మాజీ జెడ్పీటీసీ, జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు చెన్నం ప్రసాద్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇటీవల హైదరాబాద్‌లో శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన సతీమణి వెంకటరమణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రసాద్ సోదరుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ చెన్నం సత్యనారాయణను పరామర్శించి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు. వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజా జీవితంలో విశిష్ట సేవలు అందించిన చెన్నం ప్రసాద్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి

**అధికారులు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి**

**రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తెల్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 17, 2026:**
సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, ప్రభుత్వ శాఖలు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా అధికారులకు సమాచార హక్కు చట్టం--2005 సమర్థవంతమైన అమలు, ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించడం, చట్టంలోని నిబంధనలను ఖచ్చితంగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు సమాచారాన్ని పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యత అని, సమాచార హక్కు చట్టం లక్ష్యాలను సాధించేందుకు అధికారులు చట్ట నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని, చట్టం ప్రకారం 30 రోజులలోపు సమాచారం ఇవ్వాలని, గడువు దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖల ప్రథమ అప్పీళ్ల అధికారులకు ప్రజా సమాచార అధికారులకు , సహాయ ప్రజా సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టం--2005 లోని ముఖ్యమైన నిబంధనలు, దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన కాలపరిమితులు, అప్పీళ్ల నిర్వహణ, సమాచారాన్ని అందించడంలో పాటించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. ప్రతి అధికారి సమాచార హక్కు చట్టంలోని అన్ని నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, అందిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని, సమాచార హక్కు చట్టాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయరాదని, అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేయాలని తెలిపారు. కమిషన్ ముందు అప్పీళ్ళ పరిష్కార సమయంలో ప్రజా సమాచార అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ అందించిన సలహాలు, సూచనలు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులో మరింత సమర్థవంతంగా పని చేసి ప్రజలకు సత్వర సేవలు అందించాలని అధికారులకు సూచించారు.అనంతరం జిల్లాలోని పెండింగ్ లో ఉన్న అప్పీళ్ళ దరఖాస్తులను ప్రభుత్వ శాఖల వారీగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల పునరావాస సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మంద మకరందు**

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్17**
అదిలాలాబాద్ జిల్లాలో గిరిజనుల పునరావాస సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యాలు చెపట్టడం జరిగిందాని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అన్నారు. బుధవారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) కార్యాలయ క్యాంపులో కడెం మండలానికి చెందిన గోండు గిరిజనులతో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మంద మకరందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ పునరావాసానికి సంబంధించిన సమస్యలు, తాము అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూముల పరిస్థితి, భూముల హక్కులు, జీవనోపాధికి సంబంధించిన ఇబ్బందులను ప్రాజెక్టు అధికారికి వివరించారు.గిరిజనుల సమస్యలను ఓర్పుతో విన్న ప్రాజెక్టు అధికారి, వారి వద్ద ఉన్న వినతి పత్రం లోని సంబంధిత అంశాలపై ఆరా తీశారు. ముఖ్యంగా పునరావాస ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, సాగు భూముల గుర్తింపు, భూ హక్కుల అంశాలు, ప్రభుత్వ పరంగా అందాల్సిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మంద మకరందు మాట్లాడుతూ, గిరిజనుల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పరిగణిస్తోందని అన్నారు. గిరిజనులు వినిపించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, జిల్లా అటవీ అధికారి (డీఎఫ్‌వో), జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) తదితర సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.గిరిజనుల పునరావాసానికి సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఆయన అన్నారు . గిరిజనుల సంక్షేమం, వారి జీవన ప్రమాణాల మెరుగుదల మరియు హక్కుల పరిరక్షణ కోసం ఐటిడిఎ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.అలాగే గిరిజనులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కార మార్గాలు వేగవంతం అవుతాయని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన నివేదికలను సిద్ధం చేసి సంబంధిత ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ఐటిడిఎ అధికారులు, సిబ్బంది, కడెం మండలానికి చెందిన గోండు గిరిజనులు మరియు సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆదివాసుల ఆత్మగౌరానికి భంగం

**రాళ్లకుంట చెరువులో భూకబ్జా కలకలం:**

**ఆదివాసుల పేరుతో అక్రమాలకు తెరలేపారని గండేపల్లి సత్యం ధ్వజం**

**సర్వే నెం. 209లో భూకబ్జాలు:- రాళ్లకుంట చెరువు శివారు భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపణ.**

**కబ్జాదారుల పేర్లు బయటపెట్టిన గండేపల్లి సత్యం.**

**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్17(మీడియా టుడే)**
ములుగు జిల్లా ఏటూరు నాగారం ఆకుల వారి గణపురంలోని రాళ్లకుంట చెరువు సర్వే నెంబర్ 209 భూకబ్జాలకు పాల్పడుతున్న బడే సులోచన, శమంతకమణి, పెనక నాగమణిపై నేరుగా గండేపల్లి సత్యం విమర్శలు.గిరిజనుల ఆత్మగౌరవాన్ని మంటగలుపుతున్నారుకొందరి చర్యలతో మొత్తం జాతికే చెడ్డపేరు వస్తోందని ఆవేదన.
అధికారుల జోక్యం కోరిన స్థానికులు: రెవెన్యూ, అటవీ శాఖ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్. చెరువుకు ముప్పు పొంచి ఉంది. కబ్జాల వల్ల వర్షాకాలంలో ముంపు ప్రమాదం, భూగర్భ జలాలకు నష్టమని గ్రామస్తుల ఆందోళన.

**పేర్లు ప్రస్తావన:**
ఈ భూకబ్జాలకు బడే సులోచన, శమంతకమణి, పెనక నాగమణి అనే వ్యక్తులు పాల్పడుతున్నారని గండేపల్లి సత్యం ఆరోపించారు. వీరు ఆదివాసుల పేరు చెప్పుకొని చట్టవిరుద్ధంగా భూములను కబ్జా చేస్తున్నారని ఆయన విమర్శించారు.

**గిరిజనుల ఆత్మగౌరవానికి భంగం:**
ఇలాంటి చర్యల వల్ల నిజమైన ఆదివాసుల జాతి మీద ఇతరులకు నమ్మకం పోతోంది. గిరిజనుల ఆత్మగౌరవాన్ని మంటగలుపుతున్నారు. ఆదివాసీలు అంటే చట్టాన్ని గౌరవించే వారు, ప్రకృతిని కాపాడే వారు. కానీ కొందరి స్వార్థం వల్ల మొత్తం జాతికే చెడ్డ పేరు వస్తోంది" అని సత్యం ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారులకు విజ్ఞప్తి:**
సర్వే నెంబర్ 209లో జరుగుతున్న అక్రమాలపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువు శివారు భూములను, ప్రభుత్వ భూములను కాపాడాలని, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



**స్థానికుల స్పందన:**
రాళ్లకుంట చెరువు చుట్టుపక్కల భూములను ఆక్రమించడం వల్ల వర్షాకాలంలో చెరువుకు ప్రమాదం ఏర్పడుతుందని, భూగర్భ జలాలు కూడా దెబ్బతింటాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే సర్వే నిర్వహించి వాస్తవాలను బయటపెట్టాలని కోరుతున్నారు.మహాలక్ష్మి: మీడియాతో మాట్లాడుతూచాలు... ఇక చాలు. ఈ రాళ్లకుంట చెరువు మన తాతల కాలం నుంచి మన బతుకుదెరువు. ఈ నేల మీద మన హక్కును ఎవరూ కాలరాయలేరు.ఆదివాసులం అని చెప్పుకుంటూ, అదే జాతి పరువు తీసే పనులు చేస్తున్నారు కొందరు. ఇది మన జాతికే అవమానం.వినండి... ఆదివాసుల ఆత్మగౌరవానికి భంగం కలిగేలా, మన ఏటూరు నాగారం పరువు తీసేలా ఎవరైనా ప్రవర్తిస్తే మహాలక్ష్మి ఊరుకునేది లేదు.చెరువు భూమి జోలికొస్తే, చట్టాన్ని చేతిలోకి తీసుకోకుండానే చట్టంతోనే బుద్ధి చెబుతాం. ఇది నా మాట కాదు... ఈ నేల మీద పుట్టిన ప్రతి ఆదివాసీ బిడ్డ శపథం!" ఈనెలపై గిరిజనులు గిరిజనేతరులు కొన్ని వందల సంవత్సరాల నుంచి అన్నదమ్ముల కలిసి ఉంటున్నాము దయచేసి మా మధ్య గొడవలు పెట్టవద్దు అని ఆమె వేడుకున్నారు.

## ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 17**
కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ లో ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా స్కూల్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ చిన్నపిల్లలకు అందుబాటులో అన్ని సౌకర్యాలతో చక్కటి భవనాన్ని నిర్మించి విద్యార్థులకు తల్లిదండ్రులకు ఫీజుల భారం పడకుండా తక్కువ ఫీజులతో చక్కటి ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది అన్నారు.స్కూల్ యాజమాన్యం కూడా పిల్లలకు మంచి విద్యను అందిస్తూ తక్కువ ఫీజులు వసూలు చేస్తూ మంచి పేరు ప్రతిష్టలు పొందాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్య దినేష్ భరత్, రేఖ, విజయలక్ష్మి, అమీర్ భాష మొదలగు వారు పాల్గొన్నారు.

## "ఏక్ పేడ్ మాకేనామ్" పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఐ విజయ కుమారి.




. మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతిని
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ లైఫ్ కార్యక్రమం ఇకో క్లబ్స్ లో భాగంగా కాలుష్య నియంత్రణ కోసం అన్ని పాఠశాలల్లో, మరియు ఖాళీ ప్రదేశాల్లో అమ్మ పేరు మీదుగా ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటి వఘశీఎశ్రీబఎం.వసబఘ్ఞఅశీఅ. స్త్రశీజ. ×అ వెబ్సైట్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రభుత్వము ఈ కార్యక్రమాన్ని చేపట్టింది ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఎమ్ఓ దుంకుడు శ్రీనివాస్, డీఎస్ఓ షంషీర్, ఎంఈఓ మంజులత పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటిబిడాగ్ రోలెక్స్ తనిఖీలు: చిలుకూరు ఎస్ఐ హనుమా నాయక్

**చిలుకూరు :-జూన్17 ( మీడియా టుడే )**
చిలుకూరు మండల కేంద్రంలోని పాఠశాలలో, కళాశాలలో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది ఈరోజు మండల పరిధిలోని గ్లోబస్ స్కూల్ ,రామాపురం లోని గేట్ ఇంజనీరింగ్ కాలేజీలో గంజాయి నిర్మూలన లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ తో విస్తృత తనిఖీలు నిర్వహించాము అని ఎస్ఐ హనుమా నాయక్ తెలిపారు. గాంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన విద్యావ్యవస్థని, యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు అదేవిధంగా మండలంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువతను డ్రగ్స్ మహమ్మారికి అలవాటు కాకుండా నిత్యం చిలుకూరు మండల ఎస్సై హనుమాన్ నాయక్ మరియు పోలీస్ కానిస్టేబుల్స్ ప్రజలకు నిరంతర అందుబాటులో ఉంటూ ప్రజల్లో మమేకమై మండలాన్ని సస్యశ్యామలంగా ఉంచుట కొరకు బాధ్యతాయుతంగా సేవలందిస్తున్నారు ఎంతోమంది ప్రజల ఆదరాభిమానాలు సైతం పొందుతున్నటువంటి చిలుకూరు పోలీస్ టీం ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వహకులు బాదే.లింగయ్య,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సారంగాపూర్:గంజా గస్తీ అవగాహన కార్యక్రమం




**సారంగాపూర్, జూన్ 17, మీడియా టుడే**
నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకీ షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండల కేంద్రం లో "గంజా-గస్తీ" అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి వినియోగం, విక్రయం, రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు.రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ద్విచక్రం వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవి, లింగరావు, గ్రామ ప్రజలు, యువకులు,నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**నిర్మల్ జిల్లా సారంగాపూర్,జూన్ 17, మీడియా టుడే**
సారంగాపూర్ మండలంలోని సర్పంచ్‌ల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేశారు.నూతన కార్యవర్గంలో మంతెన గంగారెడ్డి అధ్యక్షులుగా, కునేరు భూమన్న గౌరవ అధ్యక్షులుగా, కరిపే రవలి విలాస్ ప్రధాన కార్యదర్శిగా, జాదవ్ దిలీప్ ఉపాధ్యక్షులుగా, ఆడే పంచి బాయి దిలీప్ మీడియా ఇంచార్జ్‌గా, రాథోడ్ గవస్కర్ కోశాధికారిగా ఎన్నికయ్యారు.నూతన అధ్యక్షులు మంతెన గంగారెడ్డి మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి, సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామాల సమగ్రాభివృద్ధికి పాటుపడతామని అన్నారు.గౌరవ అధ్యక్షులు కునేరు భూమన్న సర్పంచ్‌లందరూ ఐక్యంగా ఉండి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

# దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉంది

**18 సం"ల యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**యువజన క్రీడాల శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహణ**

**ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్,ఎస్పీ**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 17 మీడియా టుడే**

వికారాబాద్ జిల్లాలో 18 సంవత్సరాలు గల యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పిలుపునిచ్చారు.బుధవారం ఎనికెపల్లి (అంబేద్కర్) చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అవగాహనపై యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని అలాంటి యువత తప్పనిసరిగా ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గోవాలన్నారు. జూన్ 25 నుండి జూలై 26 వరకు ఇంటింటి గణన నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా పారదర్శకంగా ఉండేందుకు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా యువజన, సంక్షేమ సంఘాలు బూతు స్థాయి అధికారులకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వే కారణంగా అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులను జాబితాలో లేకుండా చేసేందుకు ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరికి ఒకే ఓటు కలిగి ఉండేలా, ప్రతి ఇంటి ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్ లో ఉండే విధంగా ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగు తుందని కలెక్టర్ తెలిపారు. తప్పులు లేని ఓటరు ముసాయిదాను రూపొందించుకునేందుకు ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారం అవసరమని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఎస్ఐఆర్ కార్యక్రమంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ... స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ఎస్ఐఆర్ పై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించి ఓటరుగా నమోదు చేసుకోవడం మన బాధ్యతగా గుర్తించాలని ఆమె తెలిపారు. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, సమాజ శ్రేయస్సు మరియు ప్రజాస్వామ్య బలోపేతానికి సంబంధించిన ప్రతి కార్యక్రమంలోనూ ముందుంటుందని ఆమె అన్నారు. నేటి యువత దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తులని అందువల్ల 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకుడు ఓటరుగా నమోదు చేసుకుని, మన ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములు కావాలని అన్నారు. ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ 2ఖ రన్‌లో ఇంత పెద్ద ఎత్తున అధికారులు, యువత పాల్గొనడం సంతోషక సంతోషకరమని ఆమె అన్నారు. ఎస్ఐఆర్ 2026 లో భాగంగా కొత్తగా ఓటరు హక్కు సాధించిన యువతకు జిల్లా ఎస్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వెంకటాచారి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జిల్లా యువజన క్రీడల అధికారి సత్తార్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నేమత్ అలీ, పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం లక్ష్యం

**- సూపరిండెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్**

**- గిరిజన ఉత్తమ సేవ అవార్డుతో మరో గుర్తింపు.**

**- సిబ్బందితో సమన్వయమే విజయ రహస్యం..**



**మణుగూరు,జూన్ 17( మీడియా టుడే):**

ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణతో ముందుకు సాగుతున్న మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రజల మన్ననలు పొందుతోంది. ఇటీవల వైద్య సేవల విస్తరణ, రోగులకు మెరుగైన సౌకర్యాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల సమర్థ అమలు నేపథ్యంలో ఆసుపత్రి ప్రతిష్ఠాత్మక "గిరిజన ఉత్తమ సేవ అవార్డు"ను అందుకోవడం విశేషంగా నిలిచింది.ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్ నేతృత్వంలో వైద్య సేవలు మరింత మెరుగుపడుతున్నాయని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సేవలో అంకితభావంతో పనిచేస్తూ ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. క్రమశిక్షణ, నిబద్ధత, సేవా దృక్పథంతో ఆసుపత్రి అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పలువురు కొనియాడుతున్నారు. ప్రత్యేకించి మారుమూల గిరిజన గ్రామాల నుంచి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందేలా ఆసుపత్రి యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేయడంతో పాటు, రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత నిర్వహణ, ఆధునిక వైద్య పరికరాల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. దీంతో మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో విశ్వాసం రోజురోజుకు పెరుగుతోంది.ఆసుపత్రి అభివృద్ధి వెనుక వైద్యులు, నర్సులు, సిబ్బంది మధ్య సమన్వయం ప్రధాన కారణమని పలువురు పేర్కొంటున్నారు. సేవా భావంతో పనిచేస్తున్న సిబ్బంది సహకారంతో ఆసుపత్రి జిల్లాలోనే ఆదర్శ ప్రభుత్వ వైద్య సంస్థగా గుర్తింపు పొందుతోందని అభిప్రాయపడుతున్నారు.ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడంలో సూపరిండెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారని స్థానికులు ప్రశంసిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆసుపత్రి యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుండటంతో ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.

# మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి మృతికి సంతాపం

**మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 17:**

మండలంలోని కోదండరాంపురం గ్రామ మాజీ సర్పంచ్ వెన్న రవీందర్ రెడ్డి మృతదేహానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి బుధవారం నివాళులర్పించారు. క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన రవీందర్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించిన ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖంలో తాను భాగస్వామినని పేర్కొన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ప్రజల కోసం సేవలందించిన రవీందర్ రెడ్డి మరణం గ్రామానికి తీరని లోటని ఆయన అన్నారు. ముందుగా అదే గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన బత్తిని శేఖర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు పిల్లుట్ల రఘు, బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, రైతు సమితి మాజీ అధ్యక్షుడు మాశెట్టి శ్రీహరి,మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, సర్పంచి బోధ సైదిరెడ్డి, మురళి, పెండెం ధనయ్య పెండెం వెంకట రాములు, పెండెం వీరయ్య మాజీ సర్పంచ్ కీతా రామారావు, కర్నాటి నాగిరెడ్డి, బొలిశెట్టి సుధీర్, రాపోలు నవీన్ వినోద్, బండ్ల గోపాల్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**రాజకీయాల్లో మహిళా నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్**

**కోదాడ నియోజకవర్గం లో రూ.1938 కోట్ల నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రగతి ప్రదాత ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్**

**కోదాడ నియోజకవర్గ ప్రజల అండగా, నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యంగా నిస్వార్థ సేవతో రాజకీయాలకే ఆదర్శంగా ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్.**

**మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు**

**ఎర్నేని ఆధ్వర్యంలో ఘనంగా కోదాడ నియోజకవర్గ ప్రదాత ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ జన్మదిన వేడుకలు**

**కోదాడ, జూన్ 17 (మీడియా టుడే)–:**

ప్రజాసేవను పరమావధిగా భావిస్తూ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి నలమాద పద్మావతి ఉత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి రాజకీయ, సామాజిక సేవలను కొనియాడిన ఎర్నేని మాట్లాడుతూ మహిళా నాయకత్వానికి ఆమె నిలువెత్తు నిదర్శనమని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆమె చూపుతున్న చొరవ, అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అంకితభావం ఆమెను ప్రత్యేక నాయకురాలిగా నిలబెట్టాయని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సుమారు రూ.1938 కోట్ల నిధులను తీసుకువచ్చి రహదారులు, తాగునీటి సదుపాయాలు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రగతి ప్రదాతగా పద్మావతి ఉత్తమ్ రెడ్డి నిలిచారని తెలిపారు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకునేందుకు నిరంతరం ప్రజల్లో ఉంటూ, ప్రతి వర్గానికి అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె ప్రజా ప్రతినిధిగా విశేష గుర్తింపు పొందారని అన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత, పారదర్శకతకు ప్రతీకగా నిలుస్తూ ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకురాలిగా పద్మావతి ఉత్తమ్ రెడ్డి ఎదిగారని కొనియాడారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలు, పట్టణ ప్రాంతాల్లో సమాన అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, సామాన్య ప్రజలకు అండగా నిలుస్తూ, నిస్వార్థ సేవతో రాజకీయాలకు ఆదర్శంగా నిలిచిన ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కోదాడ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఆమె చేపడుతున్న కృషి మరింత విజయవంతం కావాలని, భగవంతుడు ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు , సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కౌన్సిలర్ లు కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్, పాశం శ్రీనివాస్, నాగేంద్రమ్మ, కాంగ్రెస్ నాయకులు ఉప్పగండ్ల శ్రీనివాస రావు, రావెళ్ల కృష్ణారావు మైలారి శెట్టి భాస్కర్ మట్టపల్లి సాలయ్య, కాజా, నెమ్మది దేవమని ప్రకాష్ బాబు, వంటిపులి శ్రీనివాస్, వేమూరి విద్యాసాగర్, గంధం పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రహీంఖాన్ పేట-కూరెళ్ల స్టేజీ వద్ద అన్ని డిపోల బస్సులు ఆపాలీ

**ఆత్మకూరు(ఎం)తహశీల్దార్ కి వినతిపత్రం అందచేసిన సిపిఐ మండల సమితి**

**మీడియా టుడే, జూన్17/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోత్కూర్–భువనగిరి ప్రధాన రహదారిపై రహీంఖాన్ పేట–కూరెళ్ల బస్టాపులో బస్సులు ఆపటంలేదనీ ఈస్టాఫ్ నుండి సుమారుగా 9గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు జరుగుతున్నాయి. కానీ ఈ బస్టాపులో బస్సులు ఆపకుండా వెళ్ళడంతో స్కూల్లు ప్రారంభమైనందున విద్యార్థులు, వికలాంగులు,వృద్ధులు,గర్భిణీ స్త్రీలు, మహిళలు, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారనీ ఆత్మకూరు(ఎం)మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం రోజు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో అన్ని డిపోల బస్సులు ఆపాలని, కరోన సమయంలో తగ్గించిన ఆర్డీనరి బస్సులను పునరుద్ధరించాలని, అదనపు బస్సులు నడపాలని ఆత్మకూరు(ఎం)మండల తహశీల్దార్ లావణ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,సిపిఐ మండల కార్యదర్శి ఎం వెంకటేశం,యాస బుచ్చిరెడ్డి,ఎం అంజయ్య, వనం శ్రీశైలం,ఎస్ నర్సయ్య, బి లాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు మండలంలో ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**చిలుకూరు :–జూన్ 17(మీడియా టుడే )**




చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రియతమా నాయకురాలు అయిన కోదాడ నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు శ్రీమతి శ్రీ నలమాల ఉత్తం పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి పింద్రాతి హనుమంతరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే చేసినా అభివృద్ధి పనులు నియోజకవర్గం మీద ఉన్నటువంటి ప్రేమ, గౌరవం,ఎమ్మెల్యే చూపిస్తున్న ఆధార అభిమానాలు గుర్తు చేశారు వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటూ కోదాడ మరియు హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి పాటుపడుతూ నిరంతరం ప్రజాసేవలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో చిలుకూరు మండలంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియపరిచారు ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పులమ్మ నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ సొందు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు, నాగిరెడ్డి, దొడ్డ రమేష్, కొండా నరేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముకుంటున్న ప్రైవేట్ స్కూల్లు!

**ప్రైవేట్ స్కూల్ల దోపిడీని అరికట్టాలి!**

**పిడిఎస్యూ యాదాద్రి భువనగిరి**

**జిల్లా అధ్యక్షకార్యదర్శులు మామిడాల ప్రవీణ్,ఆర్.ఉదయ్**

**మీడియా టుడే, జూన్17/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ప్రైవేట్ స్కూల్లో దోపిడి రోజు రోజుకూ పెరిగిపోతుందని తల్లిదండ్రుల కష్టాన్ని స్వాహా చేస్తున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యూ)యాదాద్రి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం ప్రవీణ్,ఆర్ ఉదయ్ అన్నారు.విద్యా సంవత్సరం మొదలైన సందర్భంగా ఆలేరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్,ఉదయ్ లు మాట్లాడుతూ ఆలేరులో ఉన్న ప్రైవేట్ స్కూల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేయడమే కాకుండా పుస్తకాలు అమ్ముతూ తల్లిదండ్రులని ఇక్కడే కొనాలని ఇబ్బంది పెట్టి వారి సంపాదనను స్వాహా చేస్తున్నారనీ, స్కూల్ యాజమాన్యాలకు పుస్తకాలు అమ్మే హక్కు లేదని, కానీ దాన్ని పట్టిచుకోకుండా విచ్చలవిడిగా అమ్ముకుంటున్నారని, దీన్ని అరికట్టాల్సిన ప్రభుత్వ సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని, ఒక వైపు ప్రభుత్వ బడులను మూసివేస్తూ ప్రయివేటు బడులను ప్రోత్సాహిస్తున్నారని, విద్యను వ్యాపారంగా మార్చుకున్న ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థులపై, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రైవేటు పాఠశాలలు తమ యాజమాన్యాలు సూచించిన దుకాణాల్లోనే పుస్తకాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని, మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే పుస్తకాలను అధిక ధరలకు విక్రయించి తల్లిదండ్రులను దోచుకుంటున్నాయని విమర్శించారు. అలాగే ట్యూషన్ ఫీజులు, ప్రత్యేక ఫీజులు, రవాణా ఫీజుల పేరుతో భారీ మొత్తాలు వసూలు చేస్తూ మధ్యతరగతి, పేద కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నారని అన్నారు. విద్య హక్కు అయినప్పటికీ దానిని లాభదాయక వ్యాపారంగా మార్చడం దుర్మార్గమని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి, అక్రమ ఫీజుల వసూళ్లు, పుస్తకాల విక్రయాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా నాయకులు మావిడాల మహేష్, కళ్ళెపు ప్రణయ్, బన్నీ, విశాల్, వరప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు కలిపించాల్సిన సౌకర్యాలు

**పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు లేకపోతే**

**మీడియా టుడే, జూన్17/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి:**




పెట్రోల్ బంకులకు వచ్చే వినియోగదారుల కోసం ప్రతి పెట్రోలు బంకులలో మంచి నీళ్లు లేకపోయినా, వాహనాలకు గాలి సౌకర్యం లేకపోయినా, టాయిలెట్ వాడుకోవడానికి అవకాశం లేకపోయినా, శుభ్రంగా లేకపోయినా, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మందులు లేకపోయినా, పెట్రోలు, డీజిల్ కల్తీ జరిగినా, పెట్రోల్, డీజిల్ కొలతలు తేడా వచ్చినా, పెట్రోల్ బంకుల్లో పనిచేసే సిబ్బంది మన పట్ల దురుసుగా ప్రవర్తించినా, పెట్రోలు బంక్ యజమానిపై, సిబ్బందిపై ఫిర్యాదు చేయడానికి, పెట్రోలు సరఫరా చేసే సంస్థకు ఫిర్యాదు చేయవచ్చు.ఈ క్రింది నెంబర్లను సంప్రదించవచ్చును.ఇండియన్ ఆయిల్– 1800233355; భారత్ పెట్రోలియం– 1800224344; హెచ్పిసిఎల్– 18002333555 ;రిలయన్స్ –18008919023; 1967.1100.1915.112 వినియోగదా రులకు అందుబాటులో ఉన్నయా లేవా అనేది ఉపయోగించుకునే వినియోదారులపైన ఆధారపడి ఉంటుంది. కావున ఇప్పటికైనా మేలుకో వినియోగదారుడా!

## రాయిపల్లి గ్రామంలో మహిళా సాధికారతలో పురుషుల పాత్ర అంశంపై అవగాహన

**మీడియా టుడే, జూన్17/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం రాయిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో బోస్కో సేవా కేంద్రం సౌజన్యంతో "నీడ్స్" స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళా సాధికారతలో పురుషుల పాత్ర అంశంపై అవగాహన కార్యక్రమం బుధవారం రోజు నిర్వహించడం జరిగింది.తెలంగాణ కోఆర్డినేటర్ అర్కల శిరీష పసిప్రాయంలోని లైంగిక క్షోభ సాధికారత ముసుగులో నలిగిపోతున్న నారి లోకమునకు పురుషులు మద్దతి ఇవ్వాలి అని తెలిపారు. మంచి పరిసరాలు విద్య అభివృద్ధి సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ సమాజంలో మహిళా సాధికారత కేవలం మహిళల బాధ్యత మాత్రమే కాదు ఇందులో పురుషుల పాత్ర అత్యంత కీలకం అన్నారు. పురుషులు తమ ఆలోచన విధానాన్ని మార్చుకొని మహిళలకు కుటుంబ ఉద్యోగ మరియు సమాజంలో సమాన అవకాశాలు ఇచ్చినప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఇంద్రాల అంజయ్య ,జట్ట శ్రీశైలం,ఎం సిద్దయ్య,రామకృష్ణ ,శ్రీనివాస్, ధనంజయ ,అంజయ్య,సత్తయ్య, రామ నరసయ్య,ఉప్పలయ్య, దశరథ, మల్లయ్య,విట్టల్,రవి, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

గురువారం, జూన్18, 2026

## జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకుల డిమాండ్

**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 17:**



ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో ఎంపీ ఓ ఇబ్రహీం గారికి పెండింగ్ వేతనాల విషయంపై ధర్నా చేసి వినతిపత్రం ఇవ్వడం జరిగినది 14 గ్రామపంచాయతీలో గాను మూడు నెలలు నాలుగు నెలలు రెండు నెలలు ఈ విధంగా ప్రింటింగ్ లో ఉన్నాయని సెప్టెంబర్ అక్టోబర్ నెలలో సంబంధించిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఎస్కే యాకూబ్ డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు జిపి కార్మికులకు ప్రతినెల వేతనాలు తమ అకౌంట్లో వేస్తారని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలైనా అమలు కాలేదని అన్నారు మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని అర్హులైన వారందరినీ బిల్ కలెక్టర్ గా నియమించాలని పంచాయతీ సెక్రెటరీగా ప్రమోట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని నాకు డిమాండ్ చేశారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కార్మికుడు చనిపోతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 10 లక్షల ఎక్స్ చేసి చెల్లించాలని 8 విధానం కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ లచ్చయ్య పొట్టి పొట్టి వెంకన్నఅమరవరపు శ్రవణ్ కుమార్ వొట్టికూటి వెంకటేశ్వర్లు, పోలె అంజిబాబు, కే.నాగరాజు, ఎస్.ప్రసాద్, ఎం.నాగరాజు, కే.వెంకటేశ్వర్లు బి.వినోద్ పాల్గొన్నారు.

## పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగింపు షురూ

### - త్వరలోనే చెరువును ఖాళీ చేసే పనులు ప్రారంభం: సాయిజెన్ శేఖర్

**ఉప్పల్, జూన్ 17 (మీడియా టుడే ప్రతినిధి):**



పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ పనులను పరిశీలించారు. హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు, పటేల్ కుంట చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపునకు గత సంవత్సరం నవంబర్‌లో రూ.1.20 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే కొన్ని కారణాల వల్ల టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేదు. హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువును హైడ్రా ఆధ్వర్యంలో సుందరీకరణ పనులకు తీసుకోవడంతో పటేల్ కుంట చెరువు పనులు చేపట్టలేనని కాంట్రాక్టర్ తప్పుకున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన జోనల్ కమిషనర్‌తో మాట్లాడి పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగింపునకు ప్రత్యేక టెండర్ ఏర్పాటు చేయించినట్లు సాయిజెన్ శేఖర్ తెలిపారు. త్వరలోనే చెరువులోని గుర్రపు డెక్క పూర్తిగా తొలగించిన తర్వాత చెరువును ఖాళీ చేసే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కట్ట బుచ్చన్న గౌడ్, రమణారెడ్డి, రాంచందర్, మంగోల్ శివ, సుగుణాకర్ రావు, వాసు, రోహిత్, శ్రీనివాస్, యూసుఫ్, బొట్టు మల్లికార్జున్, కుమార్, భాను, శివ, ఈశ్వర్, పోతరాజు, కార్తీక్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వట్‌పల్లి పీఎస్, జోగిపేట సర్కిల్ కార్యాలయాల తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్

### సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బందికి ఎస్పీ సూచనలు

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, జూన్ 17.**



వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం వట్‌పల్లి పోలీస్ స్టేషన్, జోగిపేట సర్కిల్ కార్యాలయాలను తనిఖీ చేశారు. వట్‌పల్లి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం డీఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. నూతన పోలీస్ స్టేషన్ భవనానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, రికార్డుల నిర్వహణను పరిశీలించిన ఎస్పీ, సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేసి ప్రతి వస్తువును జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, మిస్సింగ్, లాంగ్ పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి పగలు, రాత్రి బీట్‌లలో నిఘా పెంచాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి వారికి భరోసా కల్పించాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్-2.0, టీఎస్‌కాప్, ఈ-సాక్ష్య, సైబర్ క్రైమ్ పోర్టల్ వంటి సాఫ్ట్‌వేర్‌లపై పూర్తి స్థాయి పట్టు సాధించాలని సిబ్బందికి సూచించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం జోగిపేట సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. లాంగ్ పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రమాద ప్రాంతాల్లో సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించి దాబాలు, పెట్రోల్ బంకుల వద్ద తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్వహణ సంతృప్తికరంగా ఉందని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## శ్రీ కొండపోచమ్మ ఆలయ హుండీలో రూ.12.59 లక్షల ఆదాయం



**జగదేవ్ పూర్ :జూన్ 17 (మీడియా టుడే)**

జగదేవ్‌పూర్ మండలం తిగుల్ నర్సాపూర్‌లో గల శ్రీ కొండపోచమ్మ ఆలయంలో బుధవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. 98 రోజుల కాలానికి గాను హుండీ ద్వారా రూ.12,59,530 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో రవికుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ హుండీ ద్వారా వచ్చిన మొత్తాన్ని ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నిధులను ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు వినియోగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆలయ ఇన్‌స్పెక్టర్, ప్రధాన అర్చకులు రమేష్, సర్పంచ్ సంధ్య శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కనకయ్య, సుధాకర్, చిన్న, అంజి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రతలో రాజీ లేకుండా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి

### - త్రైపాక్షిక రక్షణ సమావేశంలో డైరెక్టర్ల దిశానిర్దేశం




**మణుగూరు,జూన్ 17( మీడియా టుడే):**

మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్‌లో బుధవారం జరిగిన 19వ ఏరియా స్థాయి త్రైపాక్షిక రక్షణ సమావేశంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే యంత్రాల పని గంటలను పెంచి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని సింగరేణి డైరెక్టర్లు సూచించారు. డైరెక్టర్ (పిడపి) కొప్పుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డైరెక్టర్ (మైనింగ్) డాక్టర్ ఐ. సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్లు టి. హరిప్రసాద్, ఎస్‌కే నాగుల్ మీరా, సుధీర్ కుమార్ బొల్ల, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, జీఎం (సేఫ్టీ) కే. సాయిబాబు, జీఎం (సేఫ్టీ) కృష్ణగోపాల్ తివారీ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, సిఎంఓఏఐ ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రక్షణపై శాస్త్రీయ అధ్యయనం అవసరం...**

సమావేశంలో మాట్లాడిన డైరెక్టర్ (మైనింగ్) డాక్టర్ ఐ. సత్యనారాయణ గత సమావేశంలో గుర్తించిన సమస్యల పరిష్కారాల పురోగతిని సమీక్షించారు. ప్రతి గనిలో రక్షణపై శాస్త్రీయ అధ్యయనం నిర్వహించి ఉద్యోగులకు అవగాహన కల్పించాలని సూచించారు. కాంట్రాక్టర్లకు, యాజమాన్యానికి మధ్య సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, రాత్రి షిఫ్టుల్లో లైటింగ్ వ్యవస్థను మెరుగుపర్చాలని సూచించారు. కాంట్రాక్ట్ కార్మికుల రక్షణ, వేతనాలు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై కూడా ఆరా తీశారు.

**ఉత్పత్తి ఖర్చు తగ్గించడంపై దృష్టి...**

డైరెక్టర్ (పిడపి) కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రమాదాల్లో అధిక శాతం నిర్లక్ష్యం కారణంగానే జరుగుతున్నాయని పేర్కొన్నారు. కోల్ ఇండియాతో పోలిస్తే సింగరేణి బొగ్గు ధరలు అధికంగా ఉండటంతో మార్కెట్‌లో పోటీ పెరుగుతోందని, ఈ పరిస్థితుల్లో భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడకుండా యంత్రాల పని గంటలను పెంచి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. డిపార్ట్‌మెంటల్ బొగ్గు ఉత్పత్తిని పెంచడంతో పాటు ఉద్యోగులు వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతూ సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. 2026-27 సంవత్సరానికి నిర్దేశించిన 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు సమిష్టి కృషి చేయాలని కోరారు.

**ప్రమాదరహిత ఉత్పత్తికి ముందస్తు చర్యలు...**

ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ, ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పనిప్రదేశాల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాలను ముందుగానే గుర్తించి అధికారుల దృష్టికి తీసుకురావడంలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు, సూపర్వైజర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికులకు రక్షణ ఆవశ్యకతపై ఎప్పటికప్పుడు సూచనలు అందించాలని తెలిపారు.

**కార్మిక సంక్షేమంపై యూనియన్ల ప్రశంసలు..**

ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు మాట్లాడుతూ, ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు కార్మికుల రక్షణ, ఆరోగ్యం, సంక్షేమంపై ఏరియాలో పలు కార్యక్రమాలు అమలవుతుండడం అభినందనీయమన్నారు. యూనియన్ల సూచనలను పరిగణనలోకి తీసుకుని సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రామారావు, ఏజిఎం(పర్సనల్)రమేశ్, అధికారులు రాంబాబు ,శ్రీనివాస చారి ,శ్రీనివాస్ ,జ్యోతిర్మాయి,రామన్ వి. పాఠక్,శివ ప్రసాద్,శ్రీకాంత్ ,దయాకర్,రమేశ్ బాబు,శ్రీనివాస్ ,సురేశ్ ,శ్యామ్ ప్రసాద్ ,సేఫ్టీ ఆఫీసర్లు, అన్ని గనుల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు ,ప్రైవేట్ కంపెనీ బాధ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

### -జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ - ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ వంద శాతం చేపట్టాలి.

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ఈ నెల 25 నుండి ప్రారంభం కానుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ స్థాయి ఏజెంట్ ల నియామకం చేయాలని, ఇంకనూ నియామకం చేయని రాజకీయ పార్టీలు వెంటనే ప్రక్రియ పూర్తి చేసి, జాబితా సమర్పించాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులతో, బూత్ స్థాయి ఏజెంట్ లు ఇంటింటి ఎన్యుమరేషన్ లో పాల్గొనాలన్నారు. ఇంకనూ మ్యాపింగ్ కాని వారి నుండి 11 రకాల ధృవీకరణలో ఏది ఉన్న సేకరించి బూత్ స్థాయి అధికారికి అందజేయాలన్నారు. 1987 కంటే ముందు పుట్టిన వారు స్వంతంగా, 1987 నుండి 2004 మధ్యలో పుట్టిన వారు స్వంతం తో పాటు తల్లిదండ్రుల్లో ఒకరి, 2004 తర్వాత పుట్టిన వారు స్వంతంతో పాటు తల్లిదండ్రులు, తల్లిదండ్రులు లేకపోతే తాత/నానమ్మ ల ధృవీకరణలు ఆధార్ తో పాటు సమర్పించాల్సి ఉంటుందన్నారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ లు జూన్ 25 నుండి ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు రెండు కాపీలు నింపి, ఒకటి ఓటరుకు, ఒకటి బూత్ స్థాయి అధికారుల వద్ద ఉంచుకోవాలన్నారు. మ్యాపింగ్ అయిన వారు ఎటువంటి డాక్యుమెంట్స్ సమర్పించాల్సిన అవసరం లేదని, మ్యాపింగ్ కానివారు 11 రకాల ధృవీకరణలలో ఏదో ఒకటి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో ప్రజలు భాగస్వామ్యం అవ్వాలని,



ఇందుకై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎంఏ. రాజు, డిటి అన్సారీ, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బి. శ్యామ్ సుందర్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు లింగనబోయిన సతీష్ బాబు, బి. జసవంత్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నరేందర్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, వై. రవి కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతి లేని శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్



**మీడియా టుడే వలిగొండ జూన్ : 17**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల ముందు బుధవారం రోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బయటాయించి ధర్నా నిర్వహించి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పుల శాంతి కుమార్ ఎల్లంకి మహేష్ సంయుక్తంగా మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలకు బిల్డింగ్ పర్మిషన్ లేకుండా పాఠశాలకు ఉండవలసిన అనుమతులు ఏమి లేకుండా ఫైర్ సేఫ్టీ పాటించకుండా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పాఠశాల ప్రిన్సిపల్ ను పర్మిషన్ సంబంధించి వివరాలు అడగగా సమాధానం ఇవ్వకపోవడంతో సంబంధిత ఎంఈఓని ఫోన్ ద్వారా వివరణ కోరగా పర్మిషన్ సంబంధించి ఇంకా అప్రూవల్ ఇంకా కాలేదని ఆయన తెలిపారని వారన్నారు. పాఠశాలకు ఆట స్థలం లేకుండా, ఇరుకు గదులలో నిర్వహిస్తూ విద్యార్థులను బందీలు లాగా ఉంచుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు పక్కనే భీమలింగం కత్వ కాలువ ఉందని విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య తో పాటు మండలంలోని ప్రైవేట్ పాఠశాలలన్నీ విచ్చలవిడిగా పుస్తకాలు యూనిఫామ్ తదితర వస్తువుల పేరుతో ఫీజులు దోపిడి చేస్తున్నారని ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ఇష్టం ఉన్నట్లుగా ఫీజులను వసూలు చేస్తూ పుస్తకాలను విక్రయిస్తున్నారని వారిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సూరారం కళ్యాణ్, ఏఐవైఎఫ్ మండల సమితి సభ్యులు కనకబోయిన నందు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నైపుణ్య శిక్షణ

### -జిల్లా పర్యవేక్షకులు గుండా మనోహర్

**మహబూబ్‌నగర్, జూన్17(మీడియా టుడే):-**

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల భాగంగా ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషన్ మరియు కంప్యూటర్ నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ పొందిన మహిళలకు సంబంధించి ఫైనల్ పరీక్షలను ప్రతిష్ఠాత్మక సంస్థ అయిన సెట్విన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రంలో విజయవంతంగా నిర్వహించారు. గత మూడు నెలలుగా నిష్ణాతులైన అధ్యాపకుల చేత శిక్షణ పొందిన మహిళలు ఎంతో ఆసక్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరయ్యారు. ఎమ్మెల్యే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జిల్లా ఫస్ట్ శిక్షణ సెంటర్ ద్వారా ఇప్పటి వరకు నాలుగు బ్యాచ్ ల వారికి శిక్షణ అందించగా , ఇప్పటికే చాలామంది మహిళలు సొంతంగా ఉపాధి అవకాశాలు పొందడమే కాకుండా ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని , బ్యాంకుల ద్వారా రుణాలు కూడా కొందరు తీసుకొని అద్భుతంగా వారివారి కోర్సులలో రాణిస్తున్నారని తెలిపారు. జిల్లా ఫస్ట్ శిక్షణ సెంటర్ ద్వారా వారికి ఉపాధి అవకాశాలు పెంపొందించేలా చేయడమే ప్రధాన లక్ష్యంగా మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణను జిల్లా ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ సమగ్రంగా పర్యవేక్షించారు. అలాగే సెట్విన్ సంస్థ కోఆర్డినేటర్ విజయ్ కుమార్,జిల్లా ఫస్ట్ ఇంచార్జ్ నిజలింగప్ప మరియు ఇతర నిర్వాహకులు పాల్గొని పరీక్షల సజావుగా సాగేందుకు తమ వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఫస్ట్ ఇంచార్జ్ నిజలింగప్ప మాట్లాడుతూ, నిరుద్యోగ మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం ద్వారా వారిని ఆత్మనిర్భరులుగా మార్చడం, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని శిక్షణ కార్యక్రమాలను విస్తరించి, ఎక్కువమంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.



## మాటూర్ గ్రామ కాంగ్రెసు పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక

**మీడియా టుడే, జూన్17/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం బుధవారం రోజు మాటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీనీ ఎన్నుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు కాంగ్రెసు పార్టీ నూతన గ్రామ శాఖలను మాటూర్ లో నియమించాలని మండల శాఖను ఆదేశించగా మండల అధ్యక్షులు గంగాపురం మల్లేశం ఆధ్వర్యంలో నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కాంగ్రెసు పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు అందరు ఏకగ్రీవమై బండ్రు సిద్దులుని గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసినందుకు మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో



మార్చూరు గ్రామ సర్పంచ్ జెన్నె సిద్దులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లెందుల మల్లేశం,జిల్లా ప్రధనకార్యదర్శి నెమ్మని సుబ్రమణ్యం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు,జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్,మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, మోటకొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు,మాటూరు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల లక్ష్మారెడ్డి,అంబాల శ్రీనివాస్,గ్రామ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడి బయట ఉన్న పిల్లలకు కేజీబీవీ సీట్లలో మొదటి ప్రాధాన్యత కల్పించాలి

### ఐజ ఎంఈఓ కు పి డి ఎస్ యు వినతిపత్రం



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూన్ 17)

గద్వాల జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల (ఖ+దీ౦)లో ప్రవేశాల సందర్భంగా మార్కుల ఆధారంగా కాకుండా గ్రామీణ పేద, అనాధ బడి బయట ఉన్న పిల్లలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలిం పాష ఒక ప్రకటనలో కోరారు.ఈ మేరకు బుధవారం ఐజ మండల విద్యాధికారి కి పి డి ఎస్ యు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీలు ప్రధానంగా పేద, అనాధ, వెనుకబడిన విద్యకు దూరమైన బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయబడ్డాయని అన్నారు ప్రస్తుతం ప్రవేశాల ప్రక్రియలో మార్కులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నిజంగా విద్య అవసరమైన పేద కుటుంబాల పిల్లలు, అనాధలు బడి బయట ఉన్న పిల్లలు ప్రవేశ అవకాశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యకు దూరంగా ఉన్న పిల్లలను తిరిగి విద్యావ్యవస్థలోకి తీసుకురావాలంటే వారికి కేజీబీవీ ప్రవేశాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు కేజీబీవీ సీట్ల భర్తీలో గ్రామీణ పేద, అనాధ బడి బయట ఉన్న పిల్లలకు మొదటి ప్రాధాన్యత కల్పించి వారికి విద్యా హక్కు అందేలా ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలిం పాష,ముని స్వామి, జిలాని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో పవర్ గ్రిడ్ ద్వారా 765 కెవి లైన్ల ఏర్పాటు

### పవర్ గ్రిడ్ నుండి ఇచ్చే నష్టపరిహారం పై రైతులతో చర్చించిన కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 17 మీడియా టుడే



:ప్రస్తుతం ఉన్న భూముల మార్కెటింగ్ ఆధారంగా ధరలను నిర్ధారించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని పలు ప్రాంతాల్లో పవర్ గ్రిడ్ ద్వారా 765 కెవి లైన్ల ఏర్పాటుకు భూ సేకరణకు సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవర్ గ్రిడ్ చేపట్టే పనుల నిమిత్తం రైతులతో చర్చల సమావేశం నిర్వహించాలన్నారు. పవర్ గ్రిడ్ నుండి ఇచ్చే నష్టపరిహారంపై రైతుల అభిప్రాయం మేరకు భూ సేకరణకు అధికారులు చొరవ తీసుకొని పవర్ గ్రిడ్ అధికారులకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. వెంకటాచారి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, ఆర్డీఓలు వాసు చంద్ర, అనిత, పవర్ గ్రిడ్ డీజీఎం దామోదర్ నాయుడు, తహసీలదార్లు, పవర్ గ్రిడ్ అధికారులు పాల్గొన్నారు.

# చిన్నంబావిలో మహిళా సమాఖ్య బస్సును ప్రారంభించిన:మంత్రి జూపల్లి

మీడియా టుడే న్యూస్ జూన్ 17 చిన్నంబావి



చిన్నంబావి మండల కేంద్రంలోని మహిళా సమైక్య బస్సును మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలోని మహిళా సమైక్య బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ బస్సులను అందజేస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. మహిళా సంఘాల ద్వారా కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధిచెందుతుందన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని కొప్పునూరు పెద్ద నట్టుకు సంబంధించిన 116 ఎకరాల భూములకు సంబంధించి ఇటీవల ప్రభుత్వం జీవో జారీ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. పరిశ్రమలు, రైస్‌మిల్లులు, గోదాములు తదితర అభివృద్ధి కార్యక్రమాల ఏర్పాటుకు ఈ భూములను వినియోగించనున్నట్లు తెలిపారు. భూమి కోల్పోతున్న గ్రామానికి నష్టపరిహారం అందేలా జిల్లా కలెక్టర్‌తో చర్చించి, ఒక నెలలోపు ప్రక్రియను పూర్తి చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. మొదట జీవో అమలుకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసి, అనంతరం అక్కడ ఎలాంటి పరిశ్రమలు, గోదాములు ఏర్పాటు చేయాలనే అంశంపై స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.గ్రామస్తుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేస్తూ, ప్రజలకు ఇచ్చిన మాటను తప్పబోనని మంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగదని, ప్రతి అంశంలో పారదర్శకంగా వ్యవహరిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళా సంఘాలతో భారీ స్థాయిలో సమావేశం నిర్వహించి వారి సమస్యలు, ముఖ్యంగా అప్పుల భారం నుంచి బయటపడే మార్గాలపై చర్చిస్తామని చెప్పారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆ సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను నేరుగా తెలియజేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మహిళా సమైక్య సభ్యులు, కార్యకర్తలతో కలిసి బస్సులో ప్రయాణించి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్, డి ఆర్ డి ఓ మేడం ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఏపీవో ధనుంజయరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, బిచ్చుపల్లి యాదవ్, సింగిల్ విండో చైర్మన్బుగ్గారినరసింహారెడ్డి, పెద్దమారూర్ గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి చంద్రయ్య, హనుమంతరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమైక్య సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ నిర్వహణ పనులతో పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేత

ఉప్పల్, జూన్ 17 (మీడియా టుడే ప్రతినిధి):

చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల నేపథ్యంలో బుధవారం 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని హబ్సిగూడ విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.33/11 కేవీ సబ్ స్టేషన్ నం.8 నుంచి వచ్చే 11 కేవీ రవీంద్ర నగర్ ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఎస్ఎస్ నగర్, మహేశ్వరి నగర్, జేఎస్ఎన్ కాలనీ, రవీంద్ర నగర్ లేన్ నంబర్లు 1 నుంచి 18 వరకు, సెయింట్ జోసెఫ్ స్కూల్ సమీప ప్రాంతం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ గేట్ నంబర్ 2 పరిసర ప్రాంతాల్లో ఈ ప్రభావం ఉంటుంది.సైంటిస్ట్స్ కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలో సైంటిస్ట్స్ కాలనీ, జహీర్ నగర్, నాగేంద్ర నగర్, సాయి ఎన్‌క్లేవ్, త్రివేణి కాంప్లెక్స్, హబ్సిగూడ మెయిన్ రోడ్ (హబ్సిగూడ సిగ్నల్స్ నుంచి పుల్లారెడ్డి స్వీట్స్ వరకు) ప్రాంతాల్లో కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది.అదేవిధంగా ఎన్‌జీఆర్ఐ సబ్ స్టేషన్ నుంచి ప్రత్యేక ఫీడర్ ద్వారా సరఫరా పొందుతున్న ఎన్‌జీఆర్ఐ క్వార్టర్స్, కార్యాలయాల పరిధిలో నిర్వహణ పనుల కారణంగా అంతరాయం ఏర్పడనుంది.ప్రజలు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, విద్యుత్ శాఖ నిర్వహణ పనులకు సహకరించాలని హబ్సిగూడ ఏఈ/ఆపరేషన్ వి. గణేష్ తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ షాపింగ్ కాంప్లెక్స్ టెండర్ లపై అధికారులకు చిత్తశుద్ధి ఉందా

### బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల ప్రశ్న



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 17)

జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ మున్సిపల్ పరిధిలో ఉన్న ఇంటిగ్రేటెడ్ షాపింగ్ కాంప్లెక్స్ లోనీ 38 షాప్ లకు వేలం అంటూ గత నెల మే19 వ తేదీన మన తెలంగాణ పత్రికకు అధికారులు ప్రకటన ఇవ్వడం జరిగిందనీ బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 షాపులకు నిర్వహించిన టెండర్లలో తక్కువ స్థాయిలో దరఖాస్తులు రావడంతో అధికార పార్టీకి చెందిన వారు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 16 వరకు ఈ టెండర్ లు చివరి తేదీ గా ప్రకటించారు దీంతో దాదాపు 120 టెండర్ అప్లికేషన్ లు పెరగడం జరిగిందన్నారు. మున్సిపాలిటీకి ఆదాయం పెరగడమే కాదా వ్యాపారస్తులకు అవకాశం లభించినట్లు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు తెలిపారు. ఇందులో ప్రజలు ఇచ్చిన టెండర్ అప్లికేషన్ లకు భద్రత ఎంత అధికారులను అని ప్రశ్నించారు ఇంటిగ్రేటెడ్ షాపింగ్ కాంప్లెక్స్ టెండర్ ల అప్లికేషన్ ఫార్మ్ లను నిన్న చివరి రోజు కావడం సాయంత్రం 05;00 గంటల వరకు టెండర్దారులు అప్లికేషన్ లు అధికారులకు ఇవ్వడం జరిగింది.కానీ టెండర్ ఫారం లు ఇచ్చిన తరువాత అధికారులు రిసీవ్ కాపీ ఇవ్వాలి కానీ వారికి ముట్టచెప్పినట్టు ఏది కూడా ఇవ్వకపోవడం తో దింట్లో చాలా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.టెండర్ ఫారం తో పాటు సాల్వేన్సీ సర్టిఫికెట్, నో డ్యూ సర్టిఫికెట్ 50000 వేల విలువ గల డీడీ వీటన్నింటిని అధికారులు కు సమర్పిస్తే వాటికి ఇన్వార్డ్ కాపీ ఏది ఇవ్వకపోవడంతో టెండర్ లో పాల్గొనే వారికి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు అనుమానాలతో పాటు గందరగోళం గురిచేస్తోందనారు వీటిలో అన్నింటికంటే ముక్యమైనది 50000వేల డీడీ ఇది ఒక్కటి మిస్ అయినా ఒకరిది ఒకరికి ఇస్తే దీనికి బాద్యులు ఎవరు అని ప్రశ్నించారు ప్రతి టెండర్ ఫారం ను ఇప్పుడు కరెక్షన్ చేస్తున్నాం వాటిలో ఏవైనా తప్పులుంటే రిజెక్షన్ చేస్తాం అని చెప్తున్న అధికారులు అందుకే మొదటి నుంచి బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూనే ఉంది ఈ టెండర్ అప్లికేషన్ లకు సెపరేట్ విభాగాన్ని ఏర్పాటు చెయ్యాలని ఏవైనా టెండర్ దారులు ఫారాలు తెస్తే వాటిని ముందే కరెక్షన్ చేస్తే తప్పుంటే అప్పుడప్పుడు టెండర్ దారుడికి తప్పు సరిచేసుకునే అవకాశం ఏర్పడుతుందనారు ఎందుకు అధికారులు ముందే వీటన్నింటిని సరి చేయలేదో వారి విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారుఇప్పుడు ఏదైనా అప్లికేషన్ రిజెక్ట్ చేస్తే టెండర్ వేసిన వ్యక్తి ఎంత నిరాశకు గురవుతాడో అధికారులు ఆలోచించాల్సిన విషయం అన్నారు లక్షల రూపాయలు ఆదాయం వచ్చే ఇలాంటి టెండర్ లలో అధికారులకు చిత్తశుద్ధి లేదా...లేక టెండర్ లలో అక్రమాలకు ఆజ్యం పోస్తున్నార (లేక)మాకేం సంబంధం మేము మా ఉద్యోగం ఇక్కడనే శాశ్వతమా మాకేం ఎక్కడైనా ఇదే ఉద్యోగం అని అనుకోని మీ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారా అని ప్రశ్నించారు. టెండర్లలో అధికారులు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా వ్యవహరించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు

# యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**మెగా జాబ్ మేళా యువత జీవితాలకు కొత్త ఆశలకు నాంది**

**నైపుణ్యాభివృద్ధి ఉద్యోగ కల్పనతో యువతకు కొత్త భవిష్యత్**

**ఉద్యోగం సాధించిన యువత కుటుంబానికి ఆర్థిక బలాన్ని చేకూర్చాలి**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



ములుగు జిల్లా జూన్17(మీడియా టుడే)

జిల్లాలోని యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, మెగా జాబ్ మేళాలు నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త ఆశలకు నాంది పలుకుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం ములుగు జిల్లా ఇంచర్లలోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళా--2026 కార్యక్రమానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు.ఉద్యోగం చేయాలనే సంకల్పంతో యువత నిరంతరం కృషి చేయాలని, వచ్చిన అవకాశాలను వదులుకొని సమయాన్ని వృథా చేస్తూ మత్తు పదార్థాల ఊబిలో చిక్కుకోకుండా గౌరవప్రదమైన జీవనాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. మేధో సంపత్తి పెంపొందించుకునేందుకు నిరంతరం శ్రమించాలని, జీవితంలో ఉన్నత ఆశయాలను సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో యువతకు ప్రత్యేకంగా వసతి గృహాలు ఏర్పాటు చేసి గ్రామీణాభివృద్ధి తదితర అంశాలపై ఉచిత శిక్షణ కార్యక్రమాలు అందించే ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తోందని అన్నారు. ములుగు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే యువత ఆర్థికంగా బలోపేతం కావాలని, ఉద్యోగ ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడటంతో పాటు జిల్లా అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు.ఉద్యోగం రాని వారు నిరుత్సాహపడవద్దని, వారికి మళ్లీ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. యువత ఇంటి వద్ద తల్లిదండ్రులకు వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాకెట్‌లా దూసుకుపోవాలని సూచించారు. ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలని, త్వరలో రాబోయే పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం జిల్లా యువతీ యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, మెగా జాబ్ మేళాకు సుమారు రెండు వేల మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారని తెలిపారు. జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన వారు శిక్షణ కాలాన్ని సమర్థవంతంగా పూర్తి చేసి అద్భుతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ప్రాంతీయ తారతమ్యం లేకుండా ఉద్యోగం వచ్చిన ప్రాంతానికి వెళ్లి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు. భవిష్యత్తులో నిరుద్యోగ యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ, యువత తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని అన్నారు. సమాజాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసం వైపు దృష్టి సారించాలని సూచించారు. ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుని బాధ్యతాయుత పౌరులుగా సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కోసం ఉచిత వసతితో కూడిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కూడా కల్పించడం జరుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు, ఏఎస్పీ మనన్ భట్, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఇంచర్ల సర్పంచ్ కుమార్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ఏ ఒక్కరికి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు అప్రమత్తం

**-నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదు.**

**-వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్**




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

జిల్లాలో రానున్న రోజుల్లో భారీ వర్షాల వల్ల ఏ ఒక్కరికి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. రానున్న వర్షాలు, నకిలీ విత్తనాల విక్రయాలపై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని గతంలో పడిన భారీ వర్షాలతో చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతి ప్రవహించడం ద్వారా దెబ్బ తిన్న వంతెనలు, చప్టలను సందర్శించడం, వరద ప్రభావం ఎంతవరకు వచ్చిందో పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడి ప్రమాదాల భారీన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా వర్షాల వల్ల ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా, నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్, ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ రోడ్లను క్లియర్ చేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ముఖ్యంగారైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటించాలన్నారు. తక్కువ ధరలకు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.

# వంగపల్లిలో ఈనెల 18న బీఆర్ఎస్ పార్టీ అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

### ఏనూతుల వంశీ కృష్ణ



మీడియా టుడే, జూన్17/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి:

బీఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు, ఓటరు జాబితా సవ రణ (సర్2026) పై ఈనెల 18న వంగపల్లి ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు ఏనూతూల వంశీ కృష్ణ తెలిపారు.ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అధ్య క్షతన జరిగే సదస్సులో కొత్త ఓటర్ల నమోదు,తప్పుల సవరణ తదితర అంశాలపై బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,గొంగిడి మహేందర్ రెడ్డి,తదితర రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు హాజరుకానున్నారు అని తెలిపారు. కావున ఈ ఆలేరు నియోజకవర్గంలో అన్ని మండలాల్లోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అన్ని అనుబంధ విభాగాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలినీ వంశీ కృష్ణ కోరారు.

# రామపురం గ్రామంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్



చిలుకూరు :-జూన్ 17(మీడియా టుడే )

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి వెనుకబడిన మధ్యతరగతి కుటుంబాలకు సహాయకురాలు అభివృద్ధి ప్రదాత అయినటువంటి గౌరవ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు రామాపురం గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో వారు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు అదే విధంగా మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉంటూ మరెన్నో విజయాలు సాధించాలని ప్రజల యొక్క మన్ననలు మరియు ఆదరాభిమానాలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియపరుస్తూ కేక్ కట్ చేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్,గ్రామశాఖ నల్లబోతు సత్యనారాయణ,వార్డ్ మెంబర్లు వేమూరి.కృష్ణయ్యమీసాల కిషోర్,వేముల వినీత సైదులు,రాయబారపు వెంకటేశ్వర్లు, షేక్ హస్నా,పాయిలి కోటేశ్వరావు,నిగిడాలా వీరయ్య,మీసాల లింగయ్య, వేమూరి కృష్ణయ్య,దుదీపాల.వెంకటేష్ , తీపిరిశెట్టి వీరయ్య, షేక్ రహీం,వేముల అశోక్,షేక్ షరీఫ్, ఆళ్లగడప మహేష్,షైక్ మున్నా,మాచార్ల.నాగరాజు,మాచర్ల కృష్ణ,రాయబారపు కృష్ణ,అంజి,ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు

# జన్మదినం సందర్భంగా బత్తిని ఉప్పలయ్య గౌడ్ ని సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మీడియా టుడే, జూన్17/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడు గ్రామానికి చెందిన ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బీర్ల ఫౌండేషన్ ఆత్మకూరు(ఎం) మండల ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బత్తిని ఉప్పలయ్య గౌడ్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కందటి అనంతరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు దయ్యాల శ్రీనివాస్,తండ నరసింహ,ఆంబోజు శంకరయ్య, అంజయ్య,చలమయ్య,పిఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి, కందడి దశరథ రెడ్డి,ఎద్దు వెంకటేశ్వర్లు,దొంతర బోయిన భాస్కర్,యుగంధర్,కోరే మల్లేష్, రంగస్వామి,అంబటి కిరణ్, ఎలగందుల శ్రీనివాస్,ఉగ్గ నరేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తర్ల అనిల్,ఎన్ఎస్యూఐ అధ్యక్షులు లోడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రానున్నవర్షాకాలంలోప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మండలటాస్క్ ఫోర్స్ సమావేశం**

**నేలకొండపల్లిమండలఅభివృద్ధి అధికారి ఎర్రయ్య**

నేలకొండపల్లి జూన్ 17 మీడియా టుడే ప్రతినిధి



నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలోప్రజాఆరోగ్య సంబంధిత విషయాలపైమండల టాస్క్ ఫోర్స్. సమావేశం మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్యఅధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లి వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోదులబండ వైద్యాధికారి డాక్టర్ గీత.పాల్గొని రాబోయే వర్షాకాలం కనుక వివిధ రకాల అంటువ్యాధులు. కీటకజనిత వ్యాధులైన డెంగు.మలేరియా. వంటివి ప్రబలకుండానిర్దిష్టమైన కార్యాచరణప్రణాళిక ద్వారా ప్రజలలోఅవగాహనకార్యక్రమాలనునిర్వహించాలనిచెప్పారు,దోమల నివారణకు,మురుగునీటి నిర్వహణ,పరిసరాలపరిశుభ్రత దోమలనివారణమందులను పిచికారి చేయడం,నీటి నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ చల్లడం,ఆరోగ్య అవగాహన శిబిరాలను నిర్వహించడం. వంటిఅంశాలపైచర్చించారు .ఈనెల16వతేదీనుండిప్రారంభించిన డయేరియానిర్మూలన /ƒuŠ ౙXూ==నూజూూకార్యక్రమము ద్వారా నీళ్ల విరోచనాల నివారణకు.కలుషితనీటిపట్ల అవగాహనను పెంపొందించిఐదు సంవత్సరములలోపు పిల్లలకు అవసరమైన సందర్భాలలో ఓఆర్ఎస్ ద్రావణము. జింక్ మాత్రల పంపిణీ వంటి చర్యలపై సమీక్ష నిర్వహించారని.పల్స్ పోలియో సమీక్షఈనెల 28 నుండి 30వ తేదీ వరకు నిర్వహించబడే పల్స్ పోలియో కార్యక్రమనిర్వహణ పట్ల సమగ్ర సమీక్ష నిర్వహించి0-5 సంవత్సరంలోపు పిల్లలకు పోలియోచుక్కలువేయించు విధముగాప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.వివిధ శాఖల సమన్వయముతో కార్యక్రమం నిర్వహించాలనిసమీక్షించారు13వతేదీనజాతీయనులిపురుగులనివారణదినోత్సవంస దర్భంగామండలములోని అన్ని అంగన్వాడి సెంటర్లు. పాఠశాలలు జూనియర్ కళాశాలలో నమోదు చేయబడిన 18 సంవత్సరముల వయస్సు లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను మింగించాలనిసమీక్షనిర్వహించా రు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాంప్రసాద్,మండల వైద్యాధికారులు డాక్టర్ శ్రవణ్ కుమార్ డాక్టర్ గీత,మండల విద్యాశాఖఅధికారిచలపతిరావు , ఐ సి డి ఎస్. సి డి పి ఓ. కవిత అంగన్వాడీ సూపర్వైజర్లు, మండల ఆరోగ్య విస్తరణ అధికారులు సత్యనారాయణ. చంద్రశేఖర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం రైతు వేదికలో బిఎల్ఓ లకు అవగాహన సదస్సు

**లిలిఅర్హులైన ప్రతి ఓటర్ని నమోదు చేయాలి**

**లిఓటర్ నమోదు ప్రక్రియలో బిఎల్వోలు పాత్ర కీలకం**



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
ఓటరు జాబితా పరిశీలన నమోదు, సవరణలు, అభ్యంతరాలు, అర్హులైన ప్రతి ఓటమి జాబితాలో చేర్చే విషయంలో బిఎల్వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన ఎర్రుపాలెం రైతువేదికలో బి ఎల్ వో లకు, బిఎల్ఎ లకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు హాజరై పలు సూచనలు చేశారు. భారత్ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పనిచేయాలని. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాటు లేకుండా నియమ నిబంధనలను పాటించాలని ముఖ్యంగా ఓటర్ నమోదు ప్రక్రియలో బిఎల్వోలు పాత్ర కీలకమన్నారు. దీనికి బి ఎల్ ఏ లు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ ఆర్ఐలు రవికుమార్,శిరీష , ప్రత్యేక అధికారి తదితరులు పాల్గొన్నారు

# ఎక్సలెంట్ పాఠశాలలో ఘనంగా పునఃప్రారంభ వేడుకలు.




**మణుగూరు,జూన్ 17( మీడియా టుడే):**
స్థానిక ఎక్సలెంట్ పాఠశాల, పైలట్ కాలనీలో కొత్త విద్యా సంవత్సరానికి ఘనంగా శ్రీకారం చుట్టారు. పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. తరగతి గదులు, పాఠశాల ఆవరణను ఆకర్షణీయంగా అలంకరించి, విద్యార్థులపై పుష్పాక్షతలు చల్లి ఘనంగా ఆహ్వానించారు. చిన్నారుల సందడి పాఠశాల ప్రాంగణానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చిందిపాఠశాల యాజమాన్యం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ యూసుఫ్ షరీఫ్ మాట్లాడుతూ,గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, ఈ విద్యా సంవత్సరంలోనూ అదే స్ఫూర్తితో కృషి చేసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండంట్ ఖాదర్,డైరెక్టర్ యాకుబ్ షరీఫ్,ఇంచార్జిలు వెంకట్,చిత్ర మేడం,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు ఏజెన్సీ జిల్లాలో తొలి ప్రైవేట్ ఐటీ కంపెనీ ప్రారంభం

**గ్రామీణ యువతకు స్థానికంగానే ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించాలి**

**అభివృద్ధి, ఉపాధి అవకాశాలు వికేంద్రీకరణ ద్వారానే ప్రతి ప్రాంతానికి చేరాలి**

**ములుగులో ఐటీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



ములుగు జిల్లా జూన్17(మీడియా టుడే) ములుగు ఏజెన్సీ జిల్లాలో తొలిసారిగా ప్రైవేట్ రంగంలో ఐటీ సంస్థ ఏర్పాటు కావడం సంతోషకరమని, గ్రామీణ ప్రాంత యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సాంకేతిక రంగంలో కొత్త భవిష్యత్తుకు దారులు వేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రియా ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటివరకు ఐటీ రంగం ప్రధానంగా నగరాలకు మాత్రమే పరిమితమైందని, ఐటీ అవకాశాలు గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలకు కూడా చేరుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి అన్నీ ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండా వికేంద్రీకరణ జరిగితేనే మారుమూల ప్రాంతాల యువతకు సమాన అవకాశాలు లభిస్తాయని తెలిపారు.శ్రియా ఇన్ఫోటెక్ సంస్థ గత ఒక సంవత్సరం కాలంగా ములుగు ప్రాంత యువతకు వివిధ రంగాల్లో సాంకేతిక శిక్షణ అందిస్తూ, యాప్ డెవలప్‌మెంట్ వంటి ఆధునిక నైపుణ్యాలను నేర్పిస్తూ ముందుకు సాగుతోందన్నారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా యాప్‌లను అభివృద్ధి చేసి వివిధ పాఠశాలలు, సంస్థలు, ఐటీ రంగానికి సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం సంస్థలో సుమారు 15 మంది యువత ఐటీ రంగంలో ఉద్యోగాలు పొందడం అభినందనీయమన్నారు.హైదరాబాద్ వంటి నగరాలకు మాత్రమే ఐటీ పరిశ్రమలు పరిమితం కాకూడదని, ములుగు, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం వంటి ప్రాంతాల్లో కూడా ఐటీ రంగం విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.నేటి సాంకేతిక యుగంలో ఎక్కడి నుంచైనా పని చేసే అవకాశాలు ఉన్నాయని, అభివృద్ధి, ఉద్యోగాల వికేంద్రీకరణ ద్వారానే సమాజంలో సమాన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ములుగు జిల్లాలో ఇతర ఐటీ సంస్థలు, కంపెనీలు స్థాపించడానికి ముందుకు రావాలని, పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలిపారు.శ్రియా ఇన్ఫోటెక్ వ్యవస్థాపకులు రవికుమార్ రంగారి తీసుకున్న ఈ ముందడుగు అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో సంస్థ మరింత విస్తరించి మరెందరో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, శ్రియా ఇన్ఫోటెక్ వ్యవస్థాపకులు రవికుమార్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారు

**తెలంగాణలో మరోసారి కేసీఆర్ నాయకత్వానికే ప్రజల మద్దతు.**

**పాలేరులో ఎస్ ఐ ఆర్ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో నిర్వహించిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి , పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆధ్వర్యంలో యువనేత కేటీఆర్ కి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ దేనని, తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వానికే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో సంక్షేమం కనుమరుగైందని, ఎక్కడ చూసినా కూల్చివేతలు, వేధింపులు, ప్రజావ్యతిరేక నిర్ణయాలే కనిపిస్తున్నాయని విమర్శించారు.పాలేరు ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలలో ఎన్ని అమలు చేశారో స్థానిక మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.రాష్ట్రంలో రెవెన్యూ తగ్గిపోతున్నప్పటికీ రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిపోయిందని, ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్నా కొందరు అధికార వర్గాల ఆస్తులు మాత్రం అమాంతం పెరుగుతున్నాయని విమర్శించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో జరిగిన ఈడీ సోదాల సందర్భంగా బయటపడ్డ అంశాలపై ఇప్పటివరకు స్పష్టత ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.జేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య రాజకీయ అవగాహనల కారణంగానే కొన్ని వ్యవహారాల్లో మౌనం పాటిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో బీఆర్ఎస్ మాత్రమే నిరంతరం పోరాడిందని, మిగతా జాతీయ పార్టీలు తెలంగాణ ఆకాంక్షలను దెబ్బతీసే విధంగా వ్యవహరించాయని పేర్కొన్నారు.గిరిజనుల భూములు, రైతుల హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా భూములను వివాదాస్పద జాబితాల్లో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. భూముల పేరుతో సెటిల్‌మెంట్లు, ఒత్తిళ్లు పెరుగుతున్నాయని అన్నారు.రైతులు, బలహీన వర్గాలపై కాంగ్రెస్ నిర్లక్ష్యంరైతులకు అవసరమైన ఎరువులు అందించడం నుంచి వ్యవసాయానికి మద్దతు ఇవ్వడం వరకు ప్రతి విషయంలో ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. భూమి శిస్తు రద్దు చేసి రైతులకు ఊరట కల్పించిన కేసీఆర్ ప్రభుత్వానికి విరుద్ధంగా మళ్లీ రైతులపై భారం మోపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఇళ్ల నిర్మాణంపై గతంలో చేసిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కుటుంబాలకు ఇళ్లు, ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందని నిలదీశారు.

**అహంకార పాలనను ప్రజలు గమనిస్తున్నారు**

ప్రస్తుత ప్రభుత్వంలో అహంకారపూరిత ధోరణి పెరిగిపోయిందని, అధికారులను, ప్రజాప్రతినిధులను గౌరవించని పరిస్థితి నెలకొన్నదని కేటీఆర్ విమర్శించారు. తోటి మంత్రులను కూడా గౌరవించకుండా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందన్నారు.

**సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

సర్ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని కేటీఆర్ వివరించారు. జూన్ 25 నుంచి జూలై 25 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు, బీఎల్ఏలు చురుకుగా పనిచేయాలని సూచించారు.ఓటర్ల జాబితా సవరణ, మ్యాపింగ్, కొత్త ఓటర్ల నమోదు, డాక్యుమెంట్ల పరిశీలన, ఓటరు హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించబడిందన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడడం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త బాధ్యత అని స్పష్టం చేశారు.నిజాయితీగా ఎన్నికలు జరిగితే తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రజలు ఘన విజయం అందిస్తారని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రిపువ్వాడ అజయ్ కుమార్ , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు , మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి , మెచ్చా నాగేశ్వరరావు , మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి , భద్రాద్రి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల్ల రాజేందర్, ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి , పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మి చెట్టు మన సంస్కృతికి ప్రతీక: సర్పంచ్ దాసరి రమేష్

**గ్రామస్తులతో కలిసి జమ్మి మొక్క ప్రతిష్ఠాపన**



**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 17, మీడియా టుడే.**
పర్యావరణ పరిరక్షణతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఖానాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదిక వద్ద గ్రామస్తులతో కలిసి జమ్మి మొక్క ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ, జమ్మి (శమీ) వృక్షం భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగి ఉందన్నారు. దసరా పండుగ సందర్భంగా శమీ వృక్షానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని, పాండవులు తమ ఆయుధాలను జమ్మి చెట్టు వద్ద దాచినట్లు పురాణాల్లో ప్రస్తావన ఉందని గుర్తుచేశారు. జమ్మి చెట్టు మన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని గ్రామస్తులకు సూచించారు. హరితహారం లక్ష్యాల సాధనలో భాగంగా ప్రతి ఇంటి ముందు కనీసం ఒక మొక్కను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. "పచ్చని ఖానాపూర్ -- మన లక్ష్యం" అనే నినాదంతో గ్రామాన్ని మరింత హరితవనంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కలిసి జమ్మి మొక్కకు నీరు పోసి దాని సంరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, గుండ్లపల్లి విజయ్, చలిగంటి మల్లికార్జున్, గ్రామ పెద్దలు బొబ్బ విద్యాసాగర్ రావు, బోడ దేవా, మచ్చిక అశోక్, నంద్యాల వినయ్ రెడ్డి, రెడ్డి నాగార్జున రెడ్డి, మేడిద కుమార్, కోయగూర కుమారస్వామి, వేముల వెంకటేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మర్రి రామస్వామి, పరుచూరి నరేంద్ర, వీరమళ్ళ శ్రీనివాస్, యాకయ్య, మల్యాల పోశెట్టి, భూక్య నవీన్, పల్నాటి శ్రీనివాస్, దాసి శ్రీనివాస్, సీఏలు శ్రీలత, హంసరాణి, యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'అన్న-అక్క మెంటర్‌షిప్' శిక్షణ ప్రారంభం.

**- పాఠశాల విద్యార్థులకు డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన కల్పించనున్న డిగ్రీ విద్యార్థులు.**

**ఇంటర్న్‌షిప్‌లో భాగంగా మూడో సంవత్సరం విద్యార్థులకు రెండు రోజుల శిక్షణ.**

**మణుగూరు,జూన్ 17( మీడియా టుడే):**
2026-27 విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ కళాశాల విద్యాశాఖ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'అన్న-అక్క మెంటర్‌షిప్' కార్యక్రమాన్ని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వాల్యా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్వంచ అనుబోస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్‌తో పాటు మాస్టర్ ట్రైనర్లు ఎన్. సుష్మ, వి. కళ్యాణి, కే. సౌమ్య, ఫిరోజ్ డిగ్రీ మూడో సంవత్సరం విద్యార్థులకు రెండు రోజుల శిక్షణను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డిగ్రీ తుది సంవత్సరం విద్యార్థులు సమీప ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు కృత్రిమ మేధ (ƒu×), డిజిటల్ అక్షరాస్యత, డిజిటల్ టూల్స్, అధునాతన సాంకేతికతలు, సాంకేతిక పరిజ్ఞానం సురక్షిత, బాధ్యతాయుత వినియోగం వంటి అంశాలపై జూలై 1 నుంచి 30 గంటలపాటు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ఇంటర్న్‌షిప్‌లో భాగంగా నిర్వహించబడుతుందని, ఇందులో పాల్గొనే ప్రతి విద్యార్థికి ఒక అకాడమిక్ క్రెడిట్ కూడా మంజూరు చేయబడుతుందని వివరించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బోధనా నైపుణ్యాలు పెంపొందించడంతో పాటు పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ పరిజ్ఞానాన్ని విస్తరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నోడల్ అధికారులు వీణ, నాగిరెడ్డి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నోడల్ అధికారులు లక్ష్మణ్ ప్రతాప్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



**కుంభి ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు పాఠ్య పుస్తకాలు అందచేసిన సర్పంచ్ విజయ్**

భైంసా జూన్ 17 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కుంభి గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ కుమార్ అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామ సర్పంచ్ చేతులు మీదుగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు నోట్స్ బుక్స్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య ఉంటుందని సర్పంచ్ తెలిపారు.

**విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన పెండ్లి మడుగు సత్తయ్య గౌడ్**

రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 17



కొత్తూరు మండలంలోని గత రెండు సంవత్సరాలు నుంచి విద్యుత్ వైర్లతో ఇబ్బంది పడుతున్న రైతు విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు వివరాలకు వెళ్తే రెండు సంవత్సరాల నుంచి గూడూరు గ్రామంలో సర్వేనెంబర్ 498 భూమిలో విద్యుత్ లైను కిందికి వచ్చాయి అయితే విద్యుత్ లైను సమస్య పరిష్కరించాలని రైతు పెండ్లి మడుగు సత్తయ్య గౌడ్. విద్యుత్ అధికారులకు సమాచారం అందించి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి సమస్యను వెంబడి స్పందించిన విద్యుత్ అధికారులు నూతన స్తంభాలు వేసి పరిష్కారం చేశారు ఈ స్తంభాలు వేయడంతో రైతు సత్తయ్య గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు విద్యుత్ అధికారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని రైతు అన్నారు

**నాణ్యమైన భోజనం అందించాలి ఆలేరు ఎస్హెచ్ఓ యాలాద్రి**

మీడియా టుడే, జూన్17/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి:
కస్టమర్లకు నాణ్యమైన భోజనం అందించాలని ఆలేరు ఎస్హెచ్ఓ యాలాద్రి అన్నారు. బుధవారం రోజు ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో శివ బాలాజీ రెస్టారెంట్ ను సర్పంచ్ బెదర బోయిన యాకమ్మ వెంకటేష్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు మామిడాల సాగర్, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు బొంకూరి మల్లేష్, మామిడాల ఈశ్వర్,తదితరులు ఉన్నారు.

**కేటీఆర్.మతిభ్రమించిమాట్లాడుతున్నాడు**

**నేలకొండపల్లిమండలకాంగ్రెస్ పార్టీ**

**మాజీ కార్యదర్శి రాయపూడి నారాయణరావు**



నేలకొండపల్లి జూన్ 17 మీడియా టుడే ప్రతినిధి
రాష్ట్ర మంత్రి పేద ప్రజల ఆశాజ్యోతి పొంగులేటి శ్రీనివాసరెడ్డినిమాజీ మంత్రి కేటీఆర్ విమర్శించడం.గురివింద సమేత గుర్తుకొస్తుందని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఇంచార్జ్. రాయపూడి నారాయణరావు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా టుడే ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ. శ్రీనివాసరెడ్డి పట్ల తెలంగాణా ప్రజలఆదరణచూసి ఓర్వలేక కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు.కేటీఆర్ అహంకారంచూసేప్రజలుగత ఎన్నికల్లో కెసిఆర్ కి బుద్ధి చెప్పి ఇందిరమ్మప్రభుత్వంతెచ్చుకున్నారనినారాయణరావుఅన్నారు. ?విష్యత్తులో జరిగే ఎన్నికల్లో కూడా బి ఆర్ ఎస్ పార్టీ గెలిచే అవకాశం లేదని ఆయన జోష్యం చెప్పారు.అవినీతి వ్యక్తులను పక్కన పెట్టుకుని శ్రీనివాసరెడ్డి పై బురదజల్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇందిరమ్మ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని. శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ నిధులతోపాటు. సొంత నిధులు కూడా వెచ్చించి చనిపోయిన వారికుటుంబాలనుఆదుకుంటున్నారని ఆయన చెప్పారు. గత బి ఆర్ ఎస్ పాలన మొత్తం అవినీతిమయమని. రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం విచ్చలవిడిగా దోచుకుని అప్పుల పాలు చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని. ప్రజలు ఆయన వెంటే ఉన్నారని నారాయణరావు చెప్పారు.

**నూతన వధువరులను ఆశీర్వదించీన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత**



మీడియా టుడే, జూన్17/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదుగుకుంట గ్రామం బుధవారం రోజున గ్రామ సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి ప్రతికంఠం హేమలత రాజు,బిఆర్ఎస్ మండల నాయకులు ప్రతికంఠం శంతన్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

**తానూర్ లో 20 లక్షలతో ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన**

తానూర్ జూన్ 17 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పేర్కొన్నారు.బుధవారం తానూర్ మండలం కేంద్రంలోని రూ.20 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఉప కేంద్రాలను నిర్మిస్తామన్నారు.

**నేడు విద్యుత్ సరఫరాల్లో అంతరాయం**

కోదాడ, జూన్ 17(మీడియా టుడే)-:
విద్యుత్ సరఫరా లో నేడు అంతరాయం కోదాడ ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలోని ఎమ్మెస్ నగర్ 11 కె. వి ఫీడర్ కు అత్యవసర మరమత్తుల కారణంగా లైన్ మీద ఉన్న చెట్లను తొలగించుట కోసం మరియు అవుట్డోర్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి కోదాడ పట్టణం 2 మరియు 11 కాల్వ కట్ట ఫీడర్స్ విద్యుత్ అంతరాయం ఉండును సమయము ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని చాలా సాలార్జంగ్ పేట ఎం ఎస్ నగర్, నయా నగర్, భవాని నగర్ మాత నగర్ విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు సహకరించాలి.

**పాత లింగాల చెరువు కట్టను పరిశీలించిన కోరం కనకయ్య,**

**ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాసరెడ్డి -2.16 కోట్ల రూపాయల తో శాశ్వత మరమ్మతులకు అధికారులకు ఆదేశం.**



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
కామేపల్లి మండలం పాత లింగాల చెరువు కట్ట గత సంవత్సరపు తుఫాన్ ప్రభావం వలన చెరువు కట్టకు గండ్లు పడి తెగిపోవడం వలన గత సంవత్సరం దానికి తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేపట్టడం జరిగింది. ఈ దశలో రాబోయే వానాకాలం సీజన్లో మళ్లీ చెరువు కట్ట తెగకుండా పూర్తిస్థాయిలో, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల సహకారంతో 2.16 కోట్లతో శాశ్వత మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇరిగేషన్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్ రామ్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య లతో చెరువు కట్టను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైతాంగాన్ని వ్యవసాయాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలతో పాటు సాగునీటి సౌకర్యం కల్పించాలని అనేక అభివృద్ధి పథకాలను ప్రోత్సహిస్తున్నారని, దానిలో భాగంగా పాత లింగాల చెరువు కట్ట శాశ్వత పరిష్కారం కొరకు 8 మీటర్లు వెడల్పు 15 మీటర్లు లోతుతో పూర్తి కాంక్రీట్ నిర్మాణంతో మరమ్మతులు చేపట్టడం జరగనున్నదని, నాలుగైదు రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ జరుగుతుందని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. పాత లింగాల చెరువు కట్టకు శాశ్వత మరమ్మతులు చేపడుతున్నందుకు రైతులు హర్షం ప్రకటించి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్,డి ఈ భానుమూర్తి, ఏ ఈ శ్యాం కుమార్, సర్పంచ్ ఇట్ట శ్రీను, కిన్నెర సుజాత యడ్లపల్లి బాబు, పండగ కోటి బుచ్చయ్య, జూపూడి గోపాలరావు బైరెడ్డి యుగంధర్ రెడ్డి, లక్ష్మయ్య రమేష్ శ్రీను, రాయల లక్ష్మయ్య రాయల పెద్ద వెంకన్న, గింజల నర్సిరెడ్డి, జగన్నాథ రెడ్డి, భావ్ సింగ్, మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత**

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడులలో చేర్పించాలి**

**ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు**



నిజామాబాదు జూన్17 (మీడియా టుడే ప్రతినిధి):
భావి తరాలకు బంగారు భవిష్యత్తు అందించాలనే సమున్నత ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా సర్కారు బడులలో నాణ్యమైన విద్యా బోధనను అందించడంతో పాటు మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చేందుకు చిత్తశుద్ధితో కృషి కొనసాగుతోందని తెలిపారు. మోపాల్ మండలం బోర్గాం(పి) జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశం కల్పించేందుకు తల్లిదండ్రులు పోటీ పడుతుండడాన్ని గమనించిన కలెక్టర్ వారితో భేటీ అయ్యారు. తమ పిల్లలను ప్రైవేటు బడుల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపడంతో కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు స్కూళ్ళలో ఫీజుల భారం ఎక్కువగా ఉండడమే కాకుండా, ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తుండడంతో సర్కారు బడిలో తమ పిల్లలను చేర్పిస్తున్నామని తల్లిదండ్రులు పేర్కొనగా, ఈ విషయాలను వివరిస్తూ మిగితా వారిని కూడా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు దీటుగా మంచి ఫలితాలు సాధిస్తున్నాయని, పదవ తరగతిలో 87 శాతం సగటు ఉత్తీర్ణత సాధించిన బోర్గాం(పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని చక్కటి భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. నాణ్యమైన విద్యా బోధనతో పాటు, అన్ని మౌలిక సదుపాయాలు కలిగిన ప్రభుత్వ బడులలో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు చొరవ చూపుతున్నారని అన్నారు. ఇదివరకు పేద కుటుంబాల పిల్లలు ప్రభుత్వ బడులలో చదువుకుంటారనే భావన ఉండేదని, ప్రస్తుతం ఆర్థిక స్తోమత కలిగిన వారు కూడా నాణ్యమైన విద్య కోసం వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తుండడం శుభ పరిణామమని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోటీ తత్వాన్ని పెంపొందించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులలో విద్యా ప్రమాణాలు, బోధనను మెరుగుపరుస్తోందని, ఉపాధ్యాయులకు బోధనా సామర్ధ్యాలను పెంపొందేలా శిక్షణ తరగతులను నిర్వహిస్తోందని గుర్తు చేశారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు,, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తోందని అన్నారు. బోర్గాం(పి) పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడంతో, బడికి ఆనుకుని ఉన్న స్థలాన్ని సేకరించి పాఠశాలను మరింతగా విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయా తరగతులను సందర్శించి విద్యార్థిని, విద్యార్థుల బోధనా సామర్ధ్యాన్ని పరిశీలించి, బహుమతులు అందజేశారు.బాలబాలికలకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్, మోపాల్ తహసిల్దార్ రేఖ, ఎం.ఈ.ఓ సాయిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ తదితరులు ఉన్నారు.

**తెలంగాణ పబ్లిక్ స్కూల్ విద్యార్థి లోకానికి స్ఫూర్తిదాయకం**

**ఆరుట్లలో ఘనంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం**

**తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి**

**రాష్ట్రంలోని 27 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అంకితం**

**పతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు లక్ష్యం**

**తెలంగాణను విద్యారంగంలో దేశానికి రోల్ మోడల్గా తీర్చిదిద్దుతాం**

**తల్లిదండ్రులు ఆత్మగౌరవంతో బ్రతికేలా మీరు విద్యలో రాణించాలి**



ఇబ్రహీంపట్నం , జూన్ 17(మీడియా టుడే)
రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న దాదాపు 27 లక్షల మంది విద్యార్థి యువతకు ఈ ప్రారంభోత్సవ శుభ సందర్భాన్ని అంకితం చేశారు.స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలతో మాట్లాడినా తరువాత విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ఆకునూరి మురళి బ్రేక్ ఫాస్ట్ చేశారు. ప్రీ-ప్రైమరీ విభాగాలను, పాఠశాల లైబ్రరీ, తరగతి గదులు, ఇన్నోవేషన్ ల్యాబ్, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ ల్యాబ్స్ ను సందర్శించి సౌకర్యాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో మొక్క నాటిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాన్స్, మ్యూజిక్ రూమ్ ను సందర్శించారు. ఫుట్ బాల్ గ్రౌండ్ ను సందర్శించి విద్యార్థులతో కాసేపుజ్ ఫుట్ బాల్ ఆడిన సీఎం. ంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ఆరుట్లలో ప్రారంభమైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేవలం ఒక గ్రామానికే పరిమితం కాదని, తెలంగాణ రాష్ట్రంలోని 27 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అంకితమని పేర్కొన్నారు.తెలంగాణ భవిష్యత్ అద్దాల మేడల్లోనో, రంగుల గోడల్లోనో లేదని, తరగతి గదుల్లోనే ఉందనే సంపూర్ణ విశ్వాసంతో ప్రభుత్వం విద్యా రంగంలో సంస్కరణలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. విద్యా కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు.ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్లో ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు చేరడం సంతోషకరమని, ఒక ప్రభుత్వ పాఠశాలకు 'నో అడ్మిషన్' బోర్డు పెట్టాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి అభినందించారు.రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడానికి ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే ఎన్నో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు.మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు ప్రభుత్వ పాఠశాలలో చదివారని, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ముఖ్యమంత్రి స్థాయికి చేరానని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యలో రాణించి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులుగా ఎదిగి తమ తల్లిదండ్రులు ఆత్మగౌరవంతో జీవించేలా చేయాలని పిలుపునిచ్చారు.విధ్వంసమైన విద్యావ్యవస్థను వికాసం వైపు నడిపించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ను ఏర్పాటు చేస్తున్నామని, ఆరుట్ల గ్రామం తెలంగాణకు ఆదర్శంగా నిలుస్తుందని తాను విశ్వసిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన యూనిఫారాలు, కిట్లను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోందని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందించే కార్యక్రమాలను చేపట్టామని పేర్కొన్నారు.డిసెంబర్ 9న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఫుట్బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో విద్యార్థులు ఫుట్బాల్ ఆడే అవకాశాన్ని కల్పించామని, క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై అనవసర రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. విమర్శించే వారికి ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ను చూపించాలని, ప్రజలు అండగా నిలిస్తే అద్భుతాలు సృష్టించి తెలంగాణను దేశానికి రోల్ మోడల్గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు, తెలంగాణ విద్యా కమిషన్ చైర్పర్సన్ ఆకునూరి మురళి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,ఉన్నతాధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**పేరుకే పెద్దాసుపత్రి! సమస్యలు ఫుల్ సదుపాయాలు నిల్**

**-తిరగని ఫ్యాన్లు,తాగునీటి కోసం రోగులు అవస్థలు**

**-ఇబ్బందులు పడుతున్న రోగులు, బంధువులు పట్టించుకొని సంబంధిత అధికారులు.**



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో గల ఖమ్మం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పెద్ద ఆసుపత్రి నిర్వహణ విషయంలో గతి తప్పుతున్న విధానం చూస్తే ముచ్చట వేస్తోంది. ప్రధానంగా అక్కడ పని చేసే వైద్యులు, సిబ్బంది తీరు పై అడుగు అడుగున ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. కనీసం రోగుల పట్ల మానవతా దృక్పథంతో చూడరా అంటూ అనేక మంది రోగులు, వారి బంధువులు పెదవి విరుస్తున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తున్నారు అనే అభివాదం కలుగుతుంది. వివరాల్లోకి వెళితే. పేరుకే పెద్దాసుపత్రి, సమస్యలు ఫుల్, సదుపాయాలు నిల్ అనే అనుమానం కలగమానదు. తిరగని ఫ్యాన్లు, తాగునీటి కోసం రోగులు పడుతున్న అవస్థలు అంతా ఇంతా కాదు మరి. ఇబ్బందులు పడుతున్న రోగులు, బంధువులు పట్టించుకొని సంబంధిత అధికారులపై చర్యలు శూన్యం అని చెప్పక తప్పదు. జిల్లాలోని ప్రధాన ఆస్పత్రిగా పేరుగాంచిన ఖమ్మం ప్రధాన ఆస్పత్రిలో కనీస సదుపాయాల లేమి రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. వార్డుల్లో ఫ్యాన్లు పనిచేయక పోవడంతో రోగులు, వారి సహాయకులు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారు. మరోవైపు తాగునీటి సరఫరా కూడా సక్రమంగా లేకపోవడంతో రోగులు బయట నుంచి నీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. రోజూ వందలాది మంది రోగులు వైద్యసేవల కోసం అనేక దూర ప్రాంతాల నుంచి రావడం చోటు చేసుకుంది. ఇంతా మంది రోగులు ఆస్పత్రికి వస్తుండగా, వారికి అవసరమైన ప్రాథమిక సదుపాయాలు కూడా అందుబాటులో లేకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి నిర్వహణ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఫ్యాన్ల మరమ్మత్తులు చేపట్టడంతో పాటు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని రోగులు, ప్రజాసంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో స్వయంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కి సైతం ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

-తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూసివేసిన 23 వేల పాఠశాలలను రీఓపెనింగ్ చేయాలి.

-గోకినపల్లి మస్తాన్ పిడిఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు,




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : పిడిఎస్యు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల ఎదుట,మూసివేసిన 23 వేల ప్రభుత్వ పాఠశాలలను రీఓపెనింగ్ చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బ్రేక్ ఫాస్ట్ ఒ మిల్క్ పథకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలని, ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్స్ లేవని, వర్షాకాలం వర్షం లో కొన్ని క్లాస్ రూమ్స్ ఊరుస్తాయని వాటి స్థానంలో నూతన రూమ్ లను ఏర్పాటు చేయాలని. సకాలంలో విద్యార్థులకు యూనిఫామ్స్ ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు సమస్యల వలయంలో ఉన్నాయని వారన్నారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూల్లనుమూసివేసి ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు చనిపోతున్న ఏమి పట్టించుకోని పరిస్థితి మరొక ప్రభుత్వం ఇంటర్నేషనల్ స్కూల్ అని తీసుకొస్తున్నామని చెప్పుతున్నారు కానీ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యను పరిష్కరించకుండా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయకుండా విద్యార్థులు చదువులకు దూరం చేస్తున్నారు ప్రభుత్వ పాఠశాల పక్కన ప్రైవేటు పాఠశాలకు అనుమతిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు లేరని సానుకూలతో పాఠశాలను మూసివేసే పరిస్థితి తీసుకొస్తున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మూసివేసిన పాఠశాలలో ఓపెన్ చేయాలని విద్యార్థులకు న్యాయం చేయాలని అనుమతులు లేకుండా నడిపిస్తున్న పాఠశాలలు అధిక పేజీలో అసలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకొని వాటిని గుర్తింపు రద్దు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విద్యారంగ సమస్యలు పరిష్కరించని ఎడల ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉదృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు గోపి గాంధీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల కొప్పునూర్‌లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం

మీడియా టుడే న్యూస్ చిన్నంబావి జూన్ 17



చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి పీఎస్వా రాజేందర్,ఉన్నత పాఠశాల కొప్పునూర్ గెజిటెడ్హధానో పాధ్యాయులు మీనాక్షి హాజరయ్యారు.తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించి, విద్యయొక్కప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయుడు అనుకల శివరాముడు. ఉపాధ్యాయులు జి. మధు, రాఘవేంద్ర. అంగన్వాడీ కార్యకర్తలు ఖాజాభాను, మణెమ్మ.ఆయా లక్ష్మీ. పాల్గొన్నారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## మధ్యాహ్నభోజనాన్నిపరిశీలించిన ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబు

నేలకొండపల్లి జూన్17

మీడియా టుడే ప్రతినిధి



ప్రతి బుధవారం పిల్లలతో భోజనం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికార బి రవిబాబు బుధవారం మండలంలోని గువ్వలగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోమధ్యాహ్న భోజనాణ్యతనుపరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఆయన వెంట మండల అభివృద్ధి అధికారి ఎం ఎర్రయ్య, మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు,గ్రామ సర్పంచి రావెళ్ల జ్యోతి ఉన్నారు.

## జగదేవపూర్‌లో రైతు ఉత్పత్తిదారుల సంఘాల మహాసభ: ?17.50 లక్షల సీడ్ ఫండ్, ఈ-పాస్ మిషన్ల పంపిణీ



జగదేవ్ పూర్ : జూన్17, (మీడియా టుడే)

జగదేవపూర్: సంతోష రైతు ఉత్పత్తిదారుల సంఘం జగదేవపూర్ ఆధ్వర్యంలో ఘనంగా మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సెర్ప్ డైరెక్టర్ నవీన్ సుధా, సిద్దిపేట జిల్లా ఏపీడీ సుధీర్, డిపిఎం వాసుదేవ్, శ్రీనిధి ఆర్ఎమ్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగదేవపూర్, ములుగు, మర్కుక్ మండలాల పరిధిలోని మొత్తం 192 రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (ఎఫ్ పిజి) గాను, ఎంపిక చేసిన 35 సంఘాలకు సీడ్ ఫండ్ కింద ఒక్కో సంఘానికి 50 వేల రూపాయల చొప్పున మొత్తం 17 లక్షల 50 వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులను రైతులు వ్యవసాయ పరికరాల కొనుగోలుకు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో డిజిటల్ (నగదు రహిత) లావాదేవీలు నిర్వహించడానికి శ్రీనిధి ద్వారా మూడు మండలాల్లోని ఆరు గ్రామ సంఘాలకు ఈ-పాస్ మిషన్లను అందజేశారు. అలాగే జగదేవపూర్ మండలానికి 15 లక్షల రూపాయల వ్యయంతో ఫుడ్ స్టోరేజ్ గోదాము మంజూరైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు నర్సయ్య, ఆనంద్ కుమార్, యాదగిరి, గిరి, ఏవో వసంతరావు, సీసీలు రవి, అనూరాధ, పుష్పలత, చంద్రకళ, నాగరాజు, బాలకృష్ణ, లింగం బాబు, వీవోఏలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూనియన్ల పేరుతో కార్మికులతో అక్రమ వసూలు చేయడం సరికాదు

పానుగంటి పర్వతాలు - మీకు చేతనైతే వారి సమస్యల మీద పోరాడండి

ఏఐటీయూసీ మద్దతు ఇస్తుంది

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు



రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్17

భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం పనిచేస్తామని చెప్పి యూనియన్ ల పేర్లతో అక్రమ వసూలు చేయడం తగదని వారి సమస్యల మీద పోరాడితే సహకారం అందిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు. బుధవారం నాడు శంషాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో శంషాబాద్ మండల కార్యదర్శి నర్సగిరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పర్వతాలు మాట్లాడారు భవన నిర్మాణ కార్మికుల సమస్యల మీద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాల కోసం వారి అభివృద్ధి కోసం బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ దీనిజ యాక్టు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ నిరంతరం కార్మికుల పక్షాన ఉన్న ఏఐటీయూసీ సంఘం జిల్లా వ్యాప్తంగా లేబర్ అడ్డాల దగ్గర పనిచేస్తున్నది అని ఆయన తెలిపారు మేము కార్మికుల పక్షాన నిలబడి పనిచేస్తున్నాము కానీ ఏనాడు కాంట్రాక్టర్ల దగ్గర లేదా కార్మికుల దగ్గర వసూలు చేయలేదని ఈ మధ్యకాలంలో వచ్చిన కొన్ని సంఘాలు కాంట్రాక్టర్ల దగ్గర మేస్త్రీల దగ్గర సంఘం పేరుతో యూనియన్ ఆఫీసుకు రావాలని సభ్యత్వం కట్టకపోతే మేస్త్రీగా గుర్తించమని బెదిరింపులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డాల దగ్గర టాయిలెట్స్ మరియు రేకుల షెడ్డు లాంటి నిర్మాణ పనులు చేపట్టే వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు విలేకర్ల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిలకరాజు సహాయ కార్యదర్శి నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సిద్దాపూర్‌కు డంపింగ్ యార్డ్ రానియ్యం

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

జెపి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాటు వల్లే డంపింగ్ యార్డ్ సమస్య - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జెపి దర్గాలో మసూద్ హైమద్ ఏర్పాటు చేసిన నియాజ్ కు హాజరైన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

హాజరైన తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసేని



కొత్తూర్ జూన్ 17 (రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 17) సిద్దాపూర్ కు ఎట్టి పరిస్థితుల్లో డంపింగ్ యార్డ్ రానీయమని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం జెపి దర్గాలో కాంగ్రెస్ నాయకుడు మసూద్ హైమద్ ఏర్పాటు చేసిన నియాజ్ కు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసేని హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సిద్దాపూర్ కు డంపింగ్ యార్డ్ అనేది ఉట్టి పుకార్ అని చెప్పారు.కొత్తూరు మండలంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన జేపీ దర్గా ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఇక్కడ ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్ల సిద్దాపూర్ కు ఎట్టి పరిస్థితుల్లోని డంపింగ్ యార్డ్ రానివ్వమని అన్నారు.ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇకనైనా ఈ విషయంపై అనవసర రాద్ధాంతం చేయొద్దని ప్రతిపక్షాలకు సూచించారు. ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

బిఆర్ఎస్ తప్పిదం వల్లే డంపింగ్ యార్డ్ ప్రతిపాదన

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పిదం వల్లే సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామన్న ప్రతిపాదన వచ్చిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.రైతుల వద్ద గత బిఆర్ఎస్ ప్రభుత్వం భూమి సేకరించి టీజీఐసికి ఇచ్చినప్పుడు అందులో జనరల్ అని రాసినందు వల్లే ఈ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వచ్చిందని చెప్పారు.కానీ ఇప్పుడు అదే బిఆర్ఎస్ నాయకులు డంపింగ్ యార్డ్ పై గోల గోల చేస్తున్నారని విమర్శించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ సిద్దాపూర్ కు డంపింగ్ యార్డ్ రానిచ్చే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం.శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జానగూడెం సుదర్శన్ గౌడ్,కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్గారం శేఖర్ రెడ్డి,నందిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్,గోవర్ధన్ గౌడ్,సర్పంచులు దయానంద్ గుప్తా,బాసు నాయక్,లలిత గోపాల్ నాయక్,గొల్లపల్లి అశోక్, మంకాల శ్రీశైలం,బుగ్గ సాలయ్య, ఉప సర్పంచ్ ఎస్.డి సిరాజ్, ఆవులమంద శివశంకర్,మాజీ సర్పంచ్ రాజు నాయక్, నందిగామ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, కాంగ్రెస్ నాయకులు కొత్త రవి,చింత సాయి తేజశ్వర్,బాబు ముదిరాజ్,వంశి గౌడ్,అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు మంత్రి కి వినతి

- పారదర్శకత, ప్రజా జవాబుదారీతనం పెంపు కోసం చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ విజ్ఞప్తి



ఉప్పల్, జూన్ 17 (మీడియా టుడే ప్రతినిధి): సమాచార హక్కు చట్టం-2005 సమర్థవంతమైన అమలు, ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత పెంపు, అవినీతి నిర్మూలన, ప్రజా జవాబుదారీతనం బలోపేతం చేయాలని కోరుతూ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సూర ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి వినతి పత్రం సమర్పించింది.ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో సమాచారం పొందే హక్కు అత్యంత ముఖ్యమైనదని, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు కల్పించిన హక్కులను పూర్తి స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల్లో ప్రజలకు సంబంధించిన సమాచారం సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వినతి పత్రంలో ప్రధానంగా ఆర్టీఐ దరఖాస్తులకు నిర్ణీత గడువులో సమాచారం అందించడం, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, అప్పీళ్లను సమీక్షించడం, చట్టంలోని సెక్షన్-4 ప్రకారం శాఖల సమాచారాన్ని వెబ్సైట్లలో ప్రకటించడం వంటి అంశాలను ప్రస్తావించారు.అలాగే లైసెన్సులు, అనుమతులు, తనిఖీలు, గనుల లీజులు, రాయల్టీల విషయంలో పారదర్శకత పెంచాలని, అవినీతి ఫిర్యాదుల పరిష్కారానికి సమర్థవంతమైన వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచారం ప్రజల హక్కు అని, ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత పెరిగితేనే మెరుగైన పాలన అందించవచ్చని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సూర ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు, ప్రభుత్వ పథకాలు, శాఖల పనితీరుపై పూర్తి సమాచారం పొందే హక్కు కలిగి ఉన్నారని, సమాచార ప్రాప్తిని సులభతరం చేయడం ద్వారా ప్రజల విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భోగం విష్ణు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో ఆమెకు సాటి ఎవరూ లేరు

:రాజకీయాల్లో మహిళా నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం పద్మావతి రెడ్డి.

:కోదాడ నియోజకవర్గం లో రూ.1938 కోట్ల నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రగతి ప్రధాత.

:భాషబోయిన భాస్కర రావు



కోదాడ, జూన్ 17 (మీడియా టుడే)–;

కాంగ్రెస్ నాయకులు బాషబోయిన భాస్కర్ రావు ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యురాలు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసేవను పరమావధిగా భావిస్తూ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆమె చూపుతున్న చొరవ, అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అంకితభావం ఆమెను ప్రత్యేక నాయకురాలిగా నిలబెట్టాయని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సుమారు రూ.1938 కోట్ల నిధులను తీసుకువచ్చి రహదారులు, తాగునీటి సదుపాయాలు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచి అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న ప్రగతి ప్రదాతగా పద్మావతి, ఉత్తమ్ కుమార్ రెడ్డి నిలిచారని తెలిపారు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకునేందుకు నిరంతరం ప్రజల్లో ఉంటూ, ప్రతి వర్గానికి అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె ప్రజా ప్రతినిధిగా విశేష గుర్తింపు పొందారని అన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత, పారదర్శకతకు ప్రతీకగా నిలుస్తూ ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకురాలిగా పద్మావతి ఉత్తమ్ రెడ్డి ఎదిగారని కొనియాడారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలు, పట్టణ ప్రాంతాల్లో సమాన అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హుల కుటుంబానికి చేరేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, సామాన్య ప్రజలకు అండగా నిలుస్తూ, నిస్వార్థ సేవతో రాజకీయాలకు ఆదర్శంగా నిలిచిన ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కోదాడ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఆమె చేపడుతున్న కృషి మరింత విజయవంతం కావాలని, భగవంతుడు ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 500 మందికి కేకు పులిహోరలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పది తిరుపతయ్య, రాయపూడి వెంకటనారాయణ, హనుమంతరావు, కాంపాటి శ్రీనివాసరావు, తాటికొండ నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, మహమ్మద్ రఫీ, మైకు నాగులు, కొరివి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముగింపు దిశగా ధాన్యం కొనుగోళ్లు

## 507 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేంద్రాలలో కొనుగోలు పూర్తి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 17**
ధాన్యం కొనుగోలు ముగింపు దిశలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 93,950 మంది రైతుల నుంచి,4,10,166.480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,81,301 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 846.00 కోట్లు జమచేశామన్నారు. ఈరోజు వరకు 507 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేశామన్నారు. రైతులు అధైర్య పడోద్దని, ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలుకు సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**నిజామాబాదు జూన్17 (మీడియా టుడే ప్రతినిధి):**
నిజామాబాద్ ట్రాఫిక్ ఎసిపి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో నిజామాబాద్ బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు , ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం , ట్రిపుల్ రైడింగ్ చేయకూడదనే నిబంధనలు , మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల సంభవించే ప్రమాదాలు , చట్టపరమైన చర్యల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని సూచించారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలని , తల్లిదండ్రులు కూడా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ట్రాఫిక్ నియమాల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ట్రాఫిక్ ఎసిపి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ గురుచరణ్ , ఉపాధ్యాయులు , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బెంబర్ గ్రామంలో 50 లక్షలతో చెక్ డ్యాం నిర్మాణానికి భూమి పూజ



**భైంసా జూన్ 17 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
చెక్ డ్యాంల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగి, రైతులకు మేలు జరుగుతుందని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. తానూర్ మండలంలో బెంబర్ గ్రామానికి గురువారం వారు పర్యటించి గ్రామంలో 50 లక్షలతో చెక్ డ్యాం నిర్మాణానికి భూమి పూజ చేశారు. పనులు వేగవంతంగా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

# ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు బోరంచు శ్రీకాంత్ రెడ్డి పుట్టిన రోజు శుభకాంక్షలు


**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్17**



ఉట్నూర్ మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో మంగళవారం జరిగిన ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వాహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకాంగా కలిసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. అయాన వెంట కాంగ్రెస్ నాయకులు రేండ్ల రాజన్న, అట్ల గోవర్ధన్ రెడ్డి, మోసిన్, అలీమ్, రావుల ప్రవీణ్, సుభాష్ తదితరులు ఉన్నారు.

# శంషాబాద్ బస్టాండ్ ఎదుటి 44వ నెంబర్ జాతీయ రహదారిపై డ్రైనేజీ చుట్టూ ఏర్పాటు చేసిన భారీ కేడ్లు

## జాతీయ రహదారిపై డ్రైనేజీలు క్లీన్ చేసి వరద నీటి తొలగింపు




**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే జూన్ 17**
శంషాబాద్ జోన్ కేంద్రంలోని డ్రైనేజీల సామర్థ్యంపోవడానికి సరిపడినంత సామర్థ్యం గల వాటిని ఏర్పాటు చేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు జాతీయ రహదారిలో పెద్ద ఎత్తున వరద నీరు చేరింది, ఈ వరదలో నుంచి ఎయిర్పోర్ట్ వెళ్లే వాహనాలు ఇతర వాహనాలు వెళ్ళకుండా ట్రాఫిక్ తీవ్ర అంతరాయం అయింది, దీంతో హైడ్రా సిబ్బంది సహాయంతో స్థానిక ట్రాఫిక్ పోలీసులు తొలగించడానికి ఈ రోడ్డులో ప్రత్యేకంగా పంపుసెట్లు ఏర్పాటు చేయాల్సి వచ్చింది ఈ విషయం తెలిసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి అడిషనల్ డీసీపీలో శంషాబాద్ లో వరదలు వచ్చిన ప్రాంతాన్ని సందర్శించారు ఈ రోడ్డుపై వరద నీరు నిలిచిపోయి వాహనాలకు ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల సిబ్బందిని ఆదేశించారు ఈ మేరకు బస్టాండ్ ప్రాంతంలో డ్రైనేజీలను కోసం జాతీయ రహదారిపై ఉన్న చిన్న డ్రైనేజీలను తొలగించి వాటి స్థానంలో పెద్దవి ఏర్పాటు చేయడానికి ఆ డ్రైనేజీల చుట్టూ భారతీయులు ఏర్పాటు చేశారు దీంతో ఆ రోడ్డుపై వెళ్లే వాహనాలకు కొంత ఇబ్బందులు ఎదురైనప్పటికి చిన్న డ్రైనేజీలు తొలగిపోయి పెద్ద డ్రైనేజీలు ఏర్పాటు అయితే వరద నీరు వెళ్ళిపోయి భవిష్యత్తులో ట్రాఫిక్ అంతరాయం ఉండదని ఆశిద్దాం.

# సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ - 2026 అమలుపై మెదక్ జిల్లా ప్రజలకు అవగాహన

## జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 17**
జిల్లా ప్రజలు సాలిడ్ వేస్ట్ పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత సుప్రీం కోర్టు ఆదేశాలు ప్రకారం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్- 2026 ఏప్రిల్, 1 2026 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయన్నారు.. మెదక్ జిల్లా లోని 492 గ్రామ పంచాయితీలలో ఈ నూతన నియమాల ప్రకారం ప్రతి ఇంటి వద్దనే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామ పంచాయతీకి అందజేయడం తప్పనిసరి. అని తెలిపారు. చెత్తను వేరు చేయకుండ ఇస్తే గ్రామ పంచాయతీ సిబ్బంది తీసుకోరు. ఎవరైనా రోడ్లమీద చెత్త వేస్తే రూ.500/- ఫైన్ విధించ బడును. అని వివరించారు. గతంలో చెత్తను మూడు రకాలుగా వేరు చేసేవారు. అయితే ప్రస్తుతం నాలుగు రకాలుగా వర్గీకరించాలి. 1.(తడి వ్యర్థాలు):కట్ చేసిన కూరగాయల తొక్కలు, ఆహార అవశేషాలు, పండ్ల వ్యర్థాలు, పూలు, ఆకులు మరియు ఇతర జీవ వ్యర్థాలు. 2. (పొడి వ్యర్థాలు):పేపర్, ప్లాస్టిక్, రబ్బరు, లోహాలు, గాజు, చెక్క, వస్త్రాలు మరియు ఇతర రీసైక్లింగ్ చేయదగిన వ్యర్థాలు. 3. (పారిశుధ్య వ్యర్థాలు):డైపర్లు, శానిటరీ న్యాప్కిన్లు, మాస్కులు, కండోమ్స్ మరియు ఇతర వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన వ్యర్థాలు. (ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలు):వాడిన ఇంజెక్షన్లు, మెడికల్ వ్యర్థాలు, రసాయన మందుల ఖాళీ డబ్బాలు, రంగుల డబ్బాలు, బ్యాటరీలు, మొబైల్ చార్జర్లు, ఎలక్ట్రికల్ వైర్లు, కంప్యూటర్లు, ల్యాప్టాప్లు, ఫ్రిజ్లు, వాషింగ్ మెషీన్లు, రైస్ కుక్కర్లు, ఎయిర్ కూలర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలు. గ్రామ స్థాయిలో సర్పంచ్లు మరియు వార్డు సభ్యులు లీడ్ ఫెసిలిటేటర్లుగా వ్యవహరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విధిగా దీనిని పాటించాలి. గ్రామ స్థాయి అధికారులు దీని గురించి తమ స్టేక్ హోల్డర్స్ కు వివరించాలి. గ్రామ పంచాయతీలు చెత్త సేకరణ కోసం ఉపయోగించే ట్రాక్టర్లలో నాలుగు రకాల చెత్తను విడివిడిగా సేకరించేందుకు ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేయాలి. సేకరించిన చెత్తను గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్ కు తరలించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలన్నారు. తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేయాలి. పొడి చెత్తను పేపర్, ప్లాస్టిక్, రబ్బరు, మెటల్, గాజు, చెక్క మరియు వస్త్రాలుగా వేరు చేసి గుర్తింపు పొందిన రీసైక్లింగ్ ఏజెన్సీలకు పంపించాలి. ఇందుకోసం గ్రామ పంచాయతీలు సమీపంలోని ప్లాస్టిక్ మరియు ఇతర స్క్రాప్ డీలర్లు లేదా రీసైక్లింగ్ సంస్థలను గుర్తించి వాటితో ఒప్పందాలు చేసుకోవాలి. శానిటరీ చెత్తను నిబంధనల ప్రకారం ఇన్సినరేటర్లలో నిర్వీర్యం చేయాలి. ప్రత్యేక జాగ్రత్త చెత్తను కూడా వేరు చేసి అధీకృత రీసైక్లింగ్ యూనిట్లకు పంపించాలి. డంపింగ్ యార్డులలో వ్యర్థాలను భూమిలో పూడ్చివేసే విధానాన్ని గణనీయంగా తగ్గించడం ఈ నూతన నియమాల ప్రధాన లక్ష్యం. అదేవిధంగా బల్క్ వేస్ట్ జనరేటర్లు అనగా 20,000 చదరపు మీటర్లకు పైగా నిర్మాణ విస్తీర్ణం కలిగిన సంస్థలు, రోజుకు 40,000 లీటర్లకు పైగా నీటి వినియోగం చేసే సంస్థలు లేదా రోజుకు 100 కిలోగ్రాములకు పైగా వ్యర్థాలు ఉత్పత్తి చేసే సంస్థలు తమ వ్యర్థాలను స్వయంగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాల్సి ఉంటుంది. మన జిల్లాలో నేటి వరకు (11) బల్క్ వేస్ట్ జనరేటర్ సంస్థలు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (బూజదీ) ఆన్లైన్ సైట్ పోర్టల్ లో రిజిస్టర్ కాబడినాయి. మెదక్ జిల్లా లోని సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్, అధికారులు, మహిళా సంఘాలు, ప్రజలు ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 అమలులో భాగస్వాములు కావాలని, గ్రామాలను పరిశుభ్రంగా మరియు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని కోరారు.

# వేణుగోపాలస్వామి దేవాలయ భూముల కౌలు వేలం పాట



**కోదాడ, జూన్ 17 (మీడియా టుడే)-:**
శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం భూముల కౌలు బహిరంగ వేలం పాటను బుధవారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో దేవాలయ ప్రాంగణంలో 2026-27 సంవత్సరమునకు కౌలు పాటలు దేవాలయ చైర్మన్ పైడిమర్రి సరస్వతి మదన్ మోహన్ రావు గ్రామ పెద్దలు, దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలంపాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో కౌలు రైతులు సర్వే నెం. 121 మూడు ఎకరాల 30 కుంటలు వంక అప్పారావు 98 వేల రూపాయలకు పాట పాడి వేలం దక్కించుకున్నారు 121వ సర్వేనెంబర్ 5 ఎకరాలు భూమిని రెండు లక్షల పదహారువేల రూపాయలకకు భూమిని రెండు లక్షలు 16 వేల రూపాయలకు కొల్లు సులోచన రావు వేలం పాట పాడి పాల దక్కించుకున్నారు, సర్వేనెంబర్ 23 లో ఎకరం 30 కుంటల భూమిని 16 వేల రూపాయలకు వంకా సీతారామయ్య పాట పాడి వేలం దక్కించుకున్నారు 25వ సర్వే నెంబర్లు ఎకరాలు 8కుంటల భూమిని కొల్లు సులోచనరావు 4 లక్షల 15 వేల రూపాయలకు వేలం పాట పాడి పాటు దక్కించుకున్నారు అనంతరం దేవాలయ అర్చకులు గ్రామ ప్రజలకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో దేవదాయ కార్య నిర్వహణ అధికారి తుమ్మల వెంకట చలపతి, మేళ్లచెరువు శివాలయ కార్య నిర్వహణ అధికారి శంబిరెడ్డి తొగర్రాయి గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య ఉపసర్పంచ్ ఉమామహేశ్వరి శ్రీనివాసరావు వార్డు నెంబర్లు వీరయ్య గౌడ్ గ్రామ పెద్దలు పోతరాజు నరసయ్య బాల బోయిన పెద్ద యాలాద్రి , నాగరాజు ఉపేందర్ అప్పారావు నారాయణ గ్రామ రైతులు, , ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.
ళ7:35 జూఎ, 17/6/2026ఠ ం91 95500 30093: జుఅఎ

# మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురికి భారీ జరిమానా

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 17 :**




ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి పట్టుబడిన ఆరుగురిని కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 60000/- రూపాయల జరిమానా జె ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ సరళ రాణి విధించినారు. అదేవిధంగా మైనర్ వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడంతో నిజామాబాద్ జనరల్ కోర్టు నందు ఒకరికి 5200/-రూపాయలు జరిమానా విధించారు. వాహనదారులు తమ వాహనాలకు మద్యం సేవించి వాహనం నడపరాదనిమోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు మరియు జైలు శిక్షలు కూడా పెంచడం జరిగిందని అన్నారు. ఆర్మూర్ పట్టణం నందు దుకాణ యజమానులు తమ యొక్క దుకాణాలను నిర్మిత సమయంలోపు మూసివేయాలని లేనియెడల కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఎస్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# గృహ నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్17**



జిల్లాలో గృహ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల అనుమతులు, నిర్మాణాల పురోగతి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపు ప్రక్రియ, మౌలిక వసతుల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మావల, కెఆర్కె కాలనీలలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు అవసరమైన మౌలిక వసతులు, పెండింగ్ పనులను వచ్చే జూలై 15 నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. సివిల్ పనులు, అంతర్గత రహదారులు, తాగునీటి సౌకర్యం, విద్యుద్దీకరణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని సూచించారు. పనుల్లో నాణ్యతా లోపాలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేసిన కలెక్టర్, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని హెచ్చరించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అనుమతుల విషయంలో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు తొలి ప్రాధాన్యం కల్పించాలని, దీనికి సంబంధించిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని ఆదేశించారు. మావల, బొక్కలగూడ, ఎస్సీ కాలనీల్లో పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, పీడీ హౌసింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, పీడీ హౌసింగ్ శంకర్, మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, జెడ్పీ సీఈఓ భూక్యా రవి, ఆర్అండ్‌బీ ఈఈ నర్సయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య :సర్పంచ్ వెంకటరెడ్డి



**నడిగూడెం, జూన్ 17(మీడియా టుడే)-:**
రామాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బండ్ల కొండలు అందరికీ ఆదర్శంగా నిలిచారు. తన చిన్న కూతురు బండ్ల రోహితను తాను పనిచేస్తున్న పాఠశాలలోనే ఐదో తరగతిలో చేర్పించారు. ప్రభుత్వ విద్యపై నమ్మకంతో ఆయన తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామ సర్పంచ్ బి.వెంకటరెడ్డి అభినందించి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల కు నాణ్యమైన విద్యా, మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, బట్టలు అందిస్తున్నారని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోపయ్య, వార్డు సభ్యులు వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెంలో ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు.

**నడిగూడెం, జూన్ 17(మీడియా టుడే)-**



అభివృద్ధి ప్రదాత కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను నడిగూడెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ ల ఫోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులతో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం మాట్లాడుతూ కోదాడ నియోజ కవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు దున్నా శ్రీనివాస్, గోసుల రాజేష్, దాట్ల నాగేశ్వరరావు,వేల్పుల సోమయ్య, అట్టూరి పుష్పవతి నాగేందర్ రెడ్డి, పాటిబండ్ల రుక్మిణి వెంకటేశ్వరరావు, విమలపంగు సరోజినీ రంగయ్య కేశ గాని సరిత లక్ష్మణ్, సిరా రమ్య నాగేందర్,కంభంపాటి సరిత చైతన్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నలిని వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,మొక్క బిక్షపతి,పగడాల ప్రభాకర్ రెడ్డి,శెట్టి సతీష్, పాతకోట్ల నాగేశ్వరరావు,ఎలుగూరి నాగరాజు,నలమాద వీరబాబు,కటికల పుల్లయ్య, ంండు విజయరామారావు,కత్తి విజయ్,నాగవరపు రాము, కాసాని గోపీనాథ్,షేక్ రియాజ్,కుక్కడప్పు భార్గవ్, షేక్ మౌలానా, పాతకోట్ల రాము,బాణాల సతీష్ కుమార్, దున్న రాజు,శ్రీరాముల శ్రీనివాస్ లంజపల్లి వీరబాబు,రేపాకుల సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల నాగరాజు సాయిబాబా ఆలయంలో ఆలయ పూజారి రాజశేఖర్ శర్మతో ప్రత్యేక పూజలు చేయించారు.

# నడిగూడెం తహసిల్దారు మంగ బాధ్యతలు స్వీకరణ.

**నడిగూడెం, జూన్ 17(మీడియా టుడే)- :**



నడిగూడెం మండలం నూతన తహసిల్దార్ గా లావూరి మంగ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మఠంపల్లి మండలంలో తహసిల్దారుగా పనిచేస్తూ నడిగూడెం మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దారు కు రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# జూనియర్ లెక్చరర్ కుటుంబాన్ని సంతాపం



**నడిగూడెం, జూన్ 17(మీడియా టుడే)-:**
నడిగూడెం గ్రామానికి చెందిన కన్నెబోయినవెంకటేశ్వర్లు జూనియర్ లెక్చరర్ హిస్టరీ నాన్నగారైన లింగయ్య ఇటీవల మృతి చెందడంతో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 711 రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం ,అసోసియేట్ అధ్యక్షుడు జిల్లా నరసింహ బుధవారం రాత్రి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు కార్యక్రమంలో సంఘ నాయకులు ఈశ్వర్ ఉపేందర్ నాగరాజు శ్రీనివాసరావు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## రైతులు వ్యవసాయ రంగంలో మేలు రకాలైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి




యాచారం,జూన్17(మీడియా టుడే)రైతులు రోశరంగంలో మేలు రకాలైన వంగడాలని ఎంపిక చేసుకోవాలని నేల ఆరోగ్యానికి కాపాడాలని కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన క్షేత్రం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకాంత్ అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని గడ్డమల్లయ్య గూడ గ్రామంలో ఖేత్ బచావో అభియాన్ ( వ్యవసాయాన్ని కాపాడే ప్రచారం)లో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులకు జొన్నలు కందుల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు చంద్రకాంత్, సంజీవరెడ్డి, మాట్లాడుతూ ప్రధాన సమతుల్యత పోషక నిర్వహణ కలిగి ఉండాలన్నారు. పర్యావరణ వ్యవసాయం నీటి సంరక్షణ గురించి తెలుసుకోవాలని అన్నారు. నేల సంరక్షణ విత్తనాల సాగుపై వాడే పదార్థాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రవిశంకర్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సుధీర్, గ్రామ సర్పంచ్ అచ్చన మంగ జంగయ్య, ఉప సర్పంచ్ గౌర లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఆదర్శ రైతు సురేష్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గొడవలు భవిష్యత్తుకు భారమవుతాయి

**ఉప్పల్ పోలీసుల హెచ్చరిక**

**ఈ-పెట్టీ కేసుల్లో జరిమానాలు, పలువురికి సామాజిక సేవా శిక్షలు**

**ఉప్పల్, జూన్ 17 (మీడియా టుడే ప్రతినిధి):**



ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గొడవలకు దిగడం, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించడం వంటి ఘటనలకు సంబంధించి నమోదు చేసిన ఈ-పెట్టీ కేసులను బుధవారం కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సంబంధిత వ్యక్తుల చేత జరిమానాలు చెల్లింపజేశారు.కొంతమందికి గౌరవ మేజిస్ట్రేట్ స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద సామాజిక సేవా శిక్షలు విధించారు. ఈ సందర్భంగా ఉప్పల్ పోలీసులు మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో గొడవలకు పాల్పడి కేసుల్లో చిక్కుకుని భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవద్దని ప్రజలకు సూచించారు .చట్టాలను గౌరవిస్తూ శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు కోరారు.

## ఎదురు ఎదురుగా వచ్చిన రెండు బైక్ లు డీ. -వ్యక్తి తలకు తీవ్ర గాయాలు.

**మహబూబ్‌నగర్. జూన్17(మీడియా టుడే):-**



మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని జానంపల్లి గ్రామ సమీపంలో ఎదురు ఎదురుగా వచ్చిన రెండు బైకులు డీ కొన్ని వ్యక్తి తలకు బలమైన గాయం కావడంతో నవీన్ కుమార్ తన అవసరం నిమిత్తం మహబూబ్‌నగర్ నుండి కోస్గి వచ్చి తిరిగి మహబూబ్‌నగర్ వెళ్తుండగా ఈ ఘటన జరగటంతొ గమనించిన స్థానికులు 108 సమాచారం అందించడంతో తక్షణమే స్పందించిన సిబ్బంది చికిత్స నిమిత్తం వారి ని మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.పైలట్ అక్బర్, ఈఎంటి జానమ్మ తెలిపారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ గురించి వ్యూహాత్మకమైన జాగ్రత్తల పై దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి గుడకండ్ల జగదీశ్ రెడ్డి గారు

**నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం మీడియా టు డే-**



నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని, ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలన (ఎస్ఐఆర్) ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందు జాగ్రత్తగా పార్టీ కార్యకర్తలు,నాయకులు తీసుకోవాల్సిన వ్యూహాత్మక జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేసినమాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు,బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు,నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు.యం.సి కోటిరెడ్డి గారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్,బూడిద బిక్షమయ్యగౌడ్,మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,కడారి అంజయ్య యాదవ్,గోనె విష్ణువర్ధన్ రావు,మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్,మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మహిళ నాయకురాలు,బూత్ ఇంచార్జిలు కార్యకర్తలు,పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**రాయికల్-మీడియా టుడే-జూన్ 17:**



అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి లావణ్య జగన్, అమరకొండ దివ్య కీ,శే.నరేష్... రామాజిపేట గ్రామానికి చెందిన పోతు జమున శ్రవణ్ ల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి బుధవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బెజ్జంకి మోహన్, భావన మహేందర్, ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, కోల శ్రీనివాస్, రవీందర్రావు, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, సురేందర్ నాయక్, నిమ్మల శేఖర్ రెడ్డి, జక్కుల చంద్ర శేఖర్, నారాయణ, మోహన్ రెడ్డి, విజయ్, ప్రసాద్, సాగర్, హరీష్ , భరత్ రెడ్డి, మోహన్, వంశీ కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ





**రాయికల్-మీడియా టుడే-జూన్ 17:**

రాయికల్ మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఆలూరు ప్రాథమిక పాఠశాలలో, ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో, రాజనగర్ ప్రాథమిక పాఠశాలలో, భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో, కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎంతో ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యను, ఉచితంగా పుస్తకాలను అందిస్తోంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం సహించం

### ఐటిడిఎ పీఓ మందమకరందు ఆగ్రహం



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్17**

విధుల్లో నిర్లక్ష్యం చేయయం పట్ల ఐటిడిఎ పీఓ మందమకరందు ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్యలకు ఆదేశం భీంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మందమకరందు బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల సమయంలో వైద్యుడు, సిబ్బంది సమయానికి అందుబాటులో లేకపోవడాన్ని గుర్తించిన ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉన్న సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడం ఏమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు.తనిఖీ సమయంలో ఆసుపత్రిలో పలువురు సిబ్బంది గైర్హాజరుగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రాజెక్టు అధికారి, దీనిపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించి బాధ్యులపై తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి ఆదేశాలు జారీ చేశారు.ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలు, రోగుల నమోదు పుస్తకాలు, హాజరు రిజిస్టర్లు, ఇతర పరిపాలనా రికార్డులను పరిశీలించిన ఆయన, అన్ని రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఔషధాల కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలు, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్న ఆయన, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ముందస్తు నివారణ చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని, దోమల వ్యాప్తికి అవకాశం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోగులకు మెరుగైన సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని సూచించారు.ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ప్రాజెక్టు అధికారి స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ తనిఖీలో సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అప్రమత్తతే ఆయుధం.. అక్రమాలకు అడ్డుకట్ట

### - సింగరేణి భద్రతా వ్యవస్థలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న జూనియర్ ఇన్‌స్పెక్టర్ బి. విజయేందర్.

**మణుగూరు, జూన్ 17(మీడియా టుడే)**

సింగరేణి మణుగూరు ఏరియాలో భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేయడంలో ఎస్‌డపీసీ జూనియర్ ఇన్‌స్పెక్టర్ బి. విజయేందర్ తనదైన ముద్ర వేస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. డ్యూటీయే ధ్యేయం అనే స్ఫూర్తితో సంస్థ ప్రయోజనాలు, ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారు.మణుగూరు ఏరియాలోని గనులు, కార్యాలయాలు, పరిశ్రమల పరిధిలో పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తూ అక్రమ రవాణా, దొంగతనాలు, సంస్థ ఆస్తుల దుర్వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. భద్రతా సిబ్బందిలో క్రమశిక్షణ పెంపొందించడంతో పాటు ప్రైవేట్, పర్మినెంట్ సెక్యూరిటీ సిబ్బంది మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై వేగంగా స్పందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.అధికారిగా మాత్రమే కాకుండా నాయకత్వ లక్షణాలతో సిబ్బందికి




మార్గనిర్దేశం చేస్తూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నారని సహచరులు పేర్కొంటున్నారు. సంస్థ ప్రతిష్ట, ఆస్తుల పరిరక్షణను బాధ్యతగా భావిస్తూ అంకితభావంతో పనిచేస్తున్న బి. విజయేందర్ సేవలు ప్రశంసనీయమని ఉద్యోగ సంఘాల నాయకులు, కార్మికులు అభిప్రాయప డుతున్నారు. క్రమశిక్షణ, పారదర్శకత, సేవాభా వంతో భద్రతా విభాగంలో సానుకూల మార్పులకు దోహదపడు తున్న ఆయన సేవలు సంస్థ అభివృద్ధికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయని కొనియాడుతున్నారు.

## గాలిపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐపీఎస్

### శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నీ దర్శించుకున్న ఎస్పీ మహేష్ బి గీతే



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 17**

: ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ , ముత్యాల ఎల్లమ్మ , మహా జాతర మంగళవారం రోజు నుండి శుక్రవారం రోజు వరకు జరిగే ఉత్సవాలకు బుధవారం రోజు శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర బండ్ల ప్రదక్షణ రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే పర్యవేక్షణ లో డీఎస్పీ నాగేంద్ర చారి, రూరల్ సిఐ నాగేశ్వర్ రావు , స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు అనంతరం రేణుక ఎల్లమ్మ అమ్మవారిని ఎస్పీ మహేష్ బి గీతే దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతరలో బండ్లు తిరిగే సందర్భంలో మద్యం సేవించి బండ్లు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు , నిర్వహిస్తామని తెలిపారు మంగళవారం రోజు నుండి శుక్రవారం వరకు పోలీస్ పటిష్ట బందోబస్తు ఉంటుందని భక్తులందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినచో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు రాజకీయాలకు అతీతంగా పండుగ జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి, రూరల్ సిఐ నాగేశ్వర్ రావు స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తో పాటు పోలీస్ సిబ్బంది , ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ, నాణ్యతలేని విత్తనాలపై ఉక్కుపాదం

**220 దుకాణాల తనిఖీ. - 8 మందిపై 7 కేసులు**

**--రూ.10.20 లక్షల విలువైన 1,181 పత్తి విత్తన ప్యాకెట్లు స్వాధీనం**

**-- నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్ల లైసెన్సుల రద్దు**

**--రైతులు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్17**

జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో రైతాంగం ప్రస్తుతం విత్తనాలు నాటుతున్న నేపథ్యంలో నకిలీ, నాణ్యతలేని, నిషేధిత విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. రైతులను మోసగించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నాయని, ఇప్పటివరకు సుమారు 220 మంది ఎరువులు, విత్తనాల డీలర్ల దుకాణాలను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. నకిలీ లేబుళ్లు, బ్యాచ్ నంబర్లు లేకుండా విక్రయాలు జరపడం, అనధికారిక, నిషేధిత విత్తనాలను విక్రయించడం వంటి ఏడు వేర్వేరు ఘటనల్లో 18 మంది వ్యక్తులపై ఏడు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ తనిఖీల్లో రూ.10.20 లక్షల విలువైన 1,181 పత్తి విత్తన ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, వాటి నమూనాలను పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపినట్లు పేర్కొన్నారు. విత్తనాల చట్టం-1966, నిత్యావసర వస్తువుల చట్టం-1955 కింద సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ విత్తన ఇన్స్పెక్టర్లు ఇప్పటివరకు 86 విత్తన నమూనాలను పరీక్షల కోసం పంపినట్లు వెల్లడించారు.సబ్సిడీ ఎరువులతో ఇతర రసాయన మందులను లింక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న ఇంద్రవెల్లి మండలంలోని డీలర్లకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనలు పాటించని డీలర్ల లైసెన్సులను తక్షణమే రద్దు చేస్తామని హెచ్చరించారు.ప్రతి విక్రయానికి సంబంధించి లాట్ నంబర్, గడువు ముగిసే తేదీ, విత్తన రకం స్పష్టంగా ఉన్న పక్కా బిల్లును రైతులకు తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు. అలాగే దుకాణాల ముందు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు, అందుబాటులో ఉన్న నిల్వల వివరాలతో బోర్డులను ప్రదర్శించాలని సూచించారు.రైతులు కేవలం లైసెన్స్ పొందిన దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలని, తక్కువ ధరల ఆశ చూపే అపరిచితులు, సంచార వాహనాల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ప్రతిసారి దుకాణదారుడి సంతకంతో కూడిన బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని, పంట చేతికి వచ్చే వరకు విత్తన సంచి, ట్యాగ్, బిల్లును భద్రపరచుకోవాలని తెలిపారు. పంట నష్టపోయినప్పుడు పరిహారం పొందేందుకు ఇవే కీలక ఆధారాలని పేర్కొన్నారు.ప్రభుత్వ అనుమతి లేని హెచ్‌టీ కాటన్ (బీటీ-3) విత్తనాల విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరమని, రైతులు ధృవీకరించిన బీటీ పత్తి విత్తనాలను మాత్రమే వినియోగించాలని సూచించారు.జిల్లాలో ప్రస్తుతం 7,35,140 పత్తి విత్తన ప్యాకెట్లు, 3,244 టన్నుల సోయా విత్తనాలు, 210 టన్నుల కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతుల అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.నకిలీ లేదా నిషేధిత విత్తనాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప వ్యవసాయాధికారి, ఏడీఏ కార్యాలయం లేదా జిల్లా వ్యవసాయ అధికారికి 8977742856 నంబర్ ద్వారా సమాచారం అందించాలని రైతులకు పిలుపునిచ్చారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి సంతోష్

**నేలకొండపల్లి జూన్ 17 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి మండల పరిధిలోనిగువ్వల గూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి మే నెల 23వ తేదీన ఇంస్టాగ్రామ్ చూస్తుండగాఆన్లైన్ గేమ్స్ ఆడితే మీకు డబ్బులు వస్తాయని గుర్తు తెలియని వ్యక్తుల నుండి వివిధ ఫోన్ నెంబర్లనుండి అతనికి ఫోన్ వచ్చిందని నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి సంతోష్ చెప్పారు. ఫోన్ చేసిన వ్యక్తులు ఆన్లైన్లో గేమ్స్ ఆడటం వల్ల డబ్బులు వస్తాయని చెప్పారని, అతనికి ఆడటం రాదనిచెప్పిన మీరు వెంటనే ఆడకపోయినా మీ బదులు మేము ఆడుతామని చెప్పారని ఆయన చెప్పారు. కొంతడబ్బులుమీరుచెల్లిస్తే మీ తరఫున మేము గేమ్స్ ఆడి మీకు ఎక్కువ డబ్బులు వచ్చేలా చేస్తామని వారు నమ్మించారని సంతోషించారు. గుర్తుతెలియని వ్యక్తులు / సైబర్ నేరగాళ్లు చెప్పగా



వారు పంపిన యూపీఐ ఐడి లకు ఫిర్యాదిదారుడి రెండు ఎకౌంట్లో నుండి అతని భార్య ఎకౌంటు నుండి మొత్తం 12 దపాలుగా 42048 రూపాయలు చెల్లించినారని ఆయన చెప్పారు. తరువాత ఫిర్యాదుదారుడు గుర్తుతెలియని వ్యక్తుల్ని డబ్బులు పంపలేదని అడిగారని వారు మరికొంత డబ్బులు చెల్లించాలని చెప్పినారని. అప్పుడు తాను మోసపోయానని అనుమానం వచ్చి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930 కాల్ చేసి కేసు నమోదు చేసి వారి కుటుంబ సభ్యులతో చర్చించి పోలీస్ స్టేషన్ వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్టు సంతోష్ చెప్పారు,ప్రతి ఒక్కరూ గుర్తుతెలియని వ్యక్తుల/ సైబర్ నేరగాళ్లనుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆయన చెప్పారు. ఎలాంటి తెలియని లింక్స్ ని ఓపెన్ చేయవద్దని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సంతోష్ చెప్పారు.